


TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 72 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 25 అక్టోబర్ 2026 | వెల : 4/-




### క్రిప్టో ఆస్తులు, ఏఐపై
## ప్రత్యేక దృష్టి

- 46 ఆర్థిక అంశాలపై పార్లమెంటరీ కమిటీ అధ్యయనం
- 2026–27 ఆర్థిక సంవత్సరానికి కీలక అంశాలను ఆర్థిక వ్యవహారాల స్థాయీ సంఘం ఎంపిక
- క్రిప్టో, ఆర్థిక రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై ప్రత్యేకంగా పరిశీలనచనుంది



## మోదీ ఫొటోకు క్షుద్రపూజలు!

- కేసు నమోదు చేసిన పోలీసులు
- ప్రధాని మోదీ ఫొటోకు క్షుద్రపూజలు చేసిన వీడియో ఆన్‌లైన్‌లో హల్‌చల్
- దీనితో ఉత్తరప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# మీ పెట్టుబడులు రెట్టింపు చేయండి

- పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- మీకు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా
- రక్షణ రంగానికి తెలంగాణ సురక్షితం
- దేశం ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థితి నుంచి సూపర్ పవర్‌గా ఎదగాలి
- అదే మా ఆశయం.. మీ పెట్టుబడులకు నాది పూచీ...
- మీకు ఏమి కావాలో చెప్పండి..



హైదరాబాద్

'రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే మీకు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా. మీకు ఏమి కావాలో చెప్పండి చేయడానికి రెడీ. మీ పెట్టుబడులు రెండింతలు చేయండి. దేశం ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఆయుధ రంగంలో సూపర్ పవర్‌గా ఎదగాలి. రక్షణ రంగంలో ప్రపంచస్థాయిలో అగ్రగామిగా భారత్‌ను చూడాలన్నది నా ఆకాంక్ష. యుద్ధానికి అవసరమైన సాంకేతికతను దిగుమతి చేసుకునేస్థాయి నుంచి రక్షణ సాంకేతిక ఎగుమతులు చేసే దేశంగా భారత్ ఎదగాలి. యుద్ధం కోసమే కాకుండా, శాంతిని కాపాడేందుకు కూడా ఆయుధాలు అవసరం.

- మిగతా3లో



## రైతుల కష్టాలకు బీఆర్ఎస్ నేతలే కారణం

- బరాజ్‌లను మళ్లీ హరీశ్‌కు అప్పగించాలా?
- ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కట్టిన మేడిగడ్డ కుంగిపోయింది
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫైర్
- ప్రాణహిత--చేవెళ్ల కట్టి ఉంటే ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం అయ్యేదని వ్యాఖ్య

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌లను తనకు అప్పగిస్తే 6 నెలల్లో పునరుద్ధరించి ఇస్తానని చెప్పడానికి బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుకు సిగ్గుండాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. నీటిపారుదల శాఖ మంత్రి పదవి నుంచి హరీశ్‌రావును గతంలో కేసీఆర్ పీకేశారని.. ఆయన ఆ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కట్టిన మేడిగడ్డ బరాజ్ కుంగిపోయిందని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ మళ్లీ బరాజ్‌లను

- మిగతా3లో



## ఫ్రాన్స్ నిరసనల్లో అరాచకం.. దుకాణాల లూటీ

- ఫ్రాన్స్‌లో అల్లర్ల నేపథ్యంలో వేల సంఖ్యలో దుకాణాల దోపిడీ
- దోచుకున్న లగ్జరీ వస్తువులు ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లలో ప్రత్యక్షం
- అమెజాన్, వింటెడ్ వంటి సంస్థలతో ప్రభుత్వం అత్యవసర సమావేశం
- అక్రమ అమ్మకాలను అడ్డుకోవాలని టెక్ కంపెనీలకు కఠిన ఆదేశాలు
- దొంగసొత్తు అమ్మితే కఠిన శిక్షలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిక

# కేంద్ర నిధులపై సర్కార్ ఫోకస్

## రాహుల్ ఓట్ చోరీ ర్యాలీ సిక్కుల గాయాలపై కారం చల్లడమే

- కాంగ్రెస్ అగ్రనేతపై బీజేపీ ఫైర్
- నవంబర్ 1న ర్యాలీ నిర్వహిణపై ఇండి కూటమిలోని పార్టీల మధ్య ఏకాభిప్రాయం లేదు
- బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్
- ఎవరు చెప్పినా వినకుండా రాహుల్ తన పంతం నెగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు





- అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు
- కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష
- నిధుల రికవరీ, వినియోగం వేగవంతం చేయాలని ఆదేశం
- కేంద్ర అధికారులతో సమన్వయం పెంచుకోవాలని సూచన
- అవసరమైతే కేంద్ర కార్యదర్శులతో తానే చర్చిస్తానని వెల్లడి
- హైదరాబాద్ సచివాలయంలో

హైదరాబాద్

కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి అందాల్సిన నిధులను సత్వరమే రాబట్టి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును, నిధుల వినియోగాన్ని సీఎస్ సమీక్షించారు. లభ్యతలో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వాడుకోవడంపై అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

- మిగతా3లో



## ఢిల్లీలో అత్యుత్తమ గాలి నాణ్యత నమోదు

- దశాబ్ద కాలంలో ఇదే బెస్ట్!
- అక్టోబర్ 24న 191గా నమోదైన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- ప్రభుత్వ నిరంతర చర్యల వల్లే ఇది సాధ్యమైందన్న ఢిల్లీ పర్యావరణ మంత్రి
- గత 24 గంటల్లో వేలాది వాహనాలకు చలాన్లు, వ్యర్థాల తొలగింపు
- కాలుష్య నియంత్రణను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తాం

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ
- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్

- మిగతా3లో



## వస్తోంది తుపాను కాదు.. అతి తీవ్ర తుపాను

- బంగాళాఖాతంలో వాయుగుండం.. అతి తీవ్ర తుపానుగా మారే సూచన
- అక్టోబర్ 28న ఏపీ తీరాన్ని తాకవచ్చని అంచనా
- బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో గంటకు 115-125 కి.మీ వేగంతో గాలులు
- ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలకు 'ప్రీ-సైక్లోన్ వాచ్' జారీ

# క్రిప్టో ఆస్తులు, ఏఐపై ప్రత్యేక దృష్టి

దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన కీలక అంశాలపై పార్లమెంటరీ స్థాయీ సంఘం సమగ్ర అధ్యయనం చేపట్టనుంది. క్రిప్టో ఆస్తులు, ఆర్థిక రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం, కరెన్సీ నిర్వహణ, బ్యాంకింగ్, బీమా, పన్నుల సంస్కరణలు సహా మొత్తం 46 అంశాలను 2026-27 ఆర్థిక సంవత్సరంలో పరిశీలనకు ఎంపిక చేసింది. ఈ అంశాలపై అధ్యయనం చేసి నివేదికలు సిద్ధం చేయనున్నట్లు లోక్‌సభ బులెటిన్ వెల్లడించింది.

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ నెల ప్రారంభంలో వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పార్లమెంటరీ కమిటీలను పునర్వ్యవస్థీకరించారు. ఈ క్రమంలో ఆర్థిక వ్యవహారాల స్థాయీ సంఘానికి బీజేపీ ఎంపీ భర్తృహరి మహతాబ్‌ను మరోసారి ఛైర్మన్‌గా నియమించారు. ఈ కమిటీలో లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక వ్యవహారాలు, వ్యయం, ప్రభుత్వ రంగ సంస్థలు, పెట్టుబడులు-ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ, రెవెన్యూ, ఆర్థిక సేవల విభాగాలతో పాటు మరికొన్ని కీలక సంస్థలకు సంబంధించిన అంశాలను కమిటీ పరిశీలించనుంది. ధరల స్థిరత్వం, రూపాయి విలువ, ఆర్థిక నియంత్రణ వ్యవస్థలు, ప్రభుత్వ ఆస్తుల వినియోగం వంటి అంశాలపైనా కమిటీ దృష్టి సారించనుంది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, గణాంకాలు-కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖలకు సంబంధించిన అంశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఆయా రంగాల్లో విధానాల అమలు, పనితీరు, సంస్కరణల అవసరాన్ని అంచనా వేయడం ఈ అధ్యయనాల ప్రధాన ఉద్దేశం.

డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వర్చువల్ డిజిటల్ ఆస్తులపై కమిటీ ప్రత్యేకంగా అధ్యయనం చేయనుంది. క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, వాటి భవిష్యత్తు, ఈ రంగంలో అనుసరించాల్సిన విధానాలపై పరిశీలన చేపట్టనుంది. ఆర్థిక రంగంలో కృత్రిమ మేధ వినియోగం వల్ల కలిగే అవకాశాలు, ఎదురయ్యే సమస్యలను కూడా అధ్యయనం చేయనుంది. బ్యాంకింగ్,



ఆర్థిక సేవలు, డిజిటల్ లావాదేవీలు వంటి విభాగాల్లో కొత్త సాంకేతికత వినియోగం పెరుగుతున్నందున సంబంధిత అంశాలపై సమగ్ర విశ్లేషణకు ప్రాధాన్యత ఇవ్వనుంది. అదే సమయంలో ఆర్థిక రంగంలో నియంత్రణ వ్యవస్థల పనితీరు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల (ఎన్‌బీఎఫ్‌సీ) రంగంలో ఉన్న నియంత్రణ లోపాలను పరిశీలించనుంది. ఈ రంగాల్లో తగిన పర్యవేక్షణ, పారదర్శకతకు సంబంధించిన అంశాలపై కూడా నివేదిక రూపొందించనుంది.

**ధరల స్థిరత్వం కరెన్సీ నిర్వహణ**

దేశ ఆర్థిక వ్యవస్థలో ధరల స్థిరత్వం, కరెన్సీ నిర్వహణ కీలక పాత్ర పోషిస్తాయి. వీటికి సంబంధించి అనుసరిస్తున్న వ్యూహాలు, ఎదురవుతున్న సవాళ్లను కమిటీ సమీక్షించనుంది. మారుతున్న స్థూల ఆర్థిక పరిస్థితులను విశ్లేషించడంతో పాటు భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) పాత్రను కూడా పరిశీలించనుంది. చిన్న మొత్తాల పొదుపు పథకాల పనితీరు, ఆర్థిక వ్యవస్థలో వాటి ప్రాధాన్యం వంటి అంశాలపై అధ్యయనం చేపట్టనుంది. ప్రభుత్వ రంగ ఆస్తుల నగదీకరణ ద్వారా వనరులను సమర్థంగా వినియోగించుకునే విధానాలనూ పరిశీలించనుంది. ఇక బ్యాంకింగ్, పెన్షన్, ఆరోగ్య బీమా రంగాల పనితీరుతో పాటు అసంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక భద్రత కల్పించే అంశాలపైనా కమిటీ దృష్టి సారించనుంది. కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల అమలు, ఫలితాలను సమీక్షించనుంది.

**జీఎస్టీ, ప్రత్యక్ష పన్నుల సంస్కరణలు**

పన్నుల విధానంలో మార్పులు, సంస్కరణలకు సంబంధించిన అంశాలు కూడా కమిటీ పరిశీలనలో ఉన్నాయి. కస్టమ్స్ సుంకాలు, వస్తు-సేవల పన్ను (జీఎస్టీ), ప్రత్యక్ష పన్నుల వ్యవస్థల్లో చేపట్టాల్సిన మార్పులపై అధ్యయనం చేయనుంది. పన్నుల విధానాలు ఆర్థిక కార్యకలాపాలు, ప్రభుత్వ ఆదాయంపై చూపే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సంస్కరణల అవసరాన్ని అంచనా వేయనుంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) పనితీరును కూడా సమీక్షించనుంది. ఆర్థిక మార్కెట్ల నియంత్రణ, పెట్టుబడిదారుల ప్రయోజనాల పరిరక్షణ వంటి అంశాలు ఈ పరిశీలనలో ప్రాధాన్యం పొందే అవకాశం ఉంది.

**కంపెనీల నిర్వహణ, ఆడిటర్ల బాధ్యతలు**

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలో జాతీయ కంపెనీ చట్ట ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై కమిటీ అధ్యయనం చేయనుంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్), కంపెనీల ఈ-గవర్నెన్స్, ఆడిటర్ల జవాబుదారీతనం వంటి అంశాలను కూడా పరిశీలించనుంది. కంపెనీల పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ అధ్యయనాలు ఉపయోగపడే అవకాశం ఉంది.

**నీతి ఆయోగ్, ఆర్థిక గణాంకాలపై సమీక్ష**

రంగాలవారీ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో నీతి ఆయోగ్ పాత్రను కమిటీ పరిశీలించనుంది. వెనుకబడిన జిల్లాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం పనితీరును కూడా సమీక్షించనుంది. గణాంకాలు-కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ పరిధిలో జాతీయ ఖాతాల గణాంకాలపై అధ్యయనం చేపట్టనుంది. దేశ ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడానికి అవసరమైన గణాంకాల సేకరణ, విశ్లేషణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించనుంది.

# రాహుల్ ఓట్ చోరీ ర్యాలీ సిక్కుల గాయాలపై కారం చల్లడమే

1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితుల గాయాలపై కారం చల్లే ఉద్దేశంతో దిల్లీలో నవంబరు 1న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరసన ర్యాలీకి పిలుపునిచ్చారని బీజేపీ ఆరోపించింది. ర్యాలీ నిర్వహణపై ఇండి కూటమిలోని పార్టీల మధ్య ఏకాభిప్రాయం లేదని విమర్శించింది. ర్యాలీ వాయిదా వేయాలని కోరుతున్నప్పటికీ, ఎవరు చెప్పినా రాహుల్ మాట వినడం లేదని దుయ్యబట్టింది. తన పంతం నెగ్గించుకునేందుకు రాహుల్? ప్రయత్నిస్తున్నారని బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. సిక్కు సమాజం మనోభావాలను పట్టించుకోవడం లేదనేదే కాంగ్రెస్ సందేశమని ఆయన ఆరోపించారు. దిల్లీ పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**'సీఈసీని పదవినుంచి తొలగించాలి'**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్?ఐఆర్?)లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చలో దిల్లీ పేరిట నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి భారీ ర్యాలీ తలపెట్టనుంది. ఓటు చోరీకి వ్యతిరేకంగా దాదాపు 10 లక్షల మందితో ఈ నిరసన కవాతు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్? కుమార్(సీఈసీ)ను పదవి నుంచి తొలగించాలని



డిమాండ్ చేస్తూ ర్యాలీ తలపెట్టనున్నట్లు పేర్కొంది. ఆ ర్యాలీలో జనం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చింది. ఇప్పటికే సీఈసీకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు వరకు మార్చ్ నిర్వహించడంతో పాటు, పార్లమెంట్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ప్రదర్శనగా వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రతిపక్ష నేతలు కలిశారు.

**ర్యాలీతో చిరువ్యాపారులకు ఇబ్బందులు**

పండుగ సీజన్ వేళ దిల్లీలో ర్యాలీ తలపెట్టడం వల్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పలువురు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 1న రామ్‌లీలా మైదాన్‌లో జరగాల్సిన పార్టీ ర్యాలీని నవంబర్ 10 తర్వాతకు వాయిదా వేయాలని కోరుతూ ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) శనివారం రాహుల్ గాంధీకి లేఖ రాసింది. లేఖలో, ఈ ఏడాది నవంబర్ 10న వచ్చే భాయ్ దూజ్ తర్వాత మరో తేదీకి ర్యాలీని వాయిదా వేయాలని సీటీఐ ఛైర్మన్ బ్రిజేశ్ గోయల్ అభ్యర్థించారు. ధంతేరస్, దీపావళి, భాయ్ దూజ్ పండుగలు దిల్లీ రిటైల్ మార్కెట్లకు అత్యంత అనువైన సమయమని వ్యాపారుల సంఘం పేర్కొంది. ఆ సమయంలో వ్యాపారులు పండుగ కొనుగోళ్లు, అమ్మకాలను చాలా ముందుగానే ప్రారంభిస్తారని నొక్కి చెప్పింది. బంగారం, వెండి, పాత్రలు, ఎలక్ట్రానిక్స్, దుస్తులు, డ్రై ఫ్రూట్స్, స్వీట్లు, ఆటోమొబైల్స్, ఫర్నిచర్ ఇతర వస్తువుల వంటి రంగాలను కలుపుకొని, కేవలం ధంతేరస్ సందర్భంగానే దిల్లీలో సుమారు రూ. 25,000 కోట్ల విలువైన వ్యాపారం జరుగుతుందని అంచనా వేసింది.

**ఇందిరా గాంధీ హత్యతో సిక్కు వ్యతిరేక అల్లర్లు**

ఇదిలా ఉండగా, 1984 అక్టోబర్ 31న అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్యకు గురైన తర్వాత, దిల్లీతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగాయి. చాలా మంది బాధితులు అల్లర్లలో తీవ్రంగా గాయపడ్డారు.

# భారత్‌లో వారిని చూసి నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి

**ఆ జ్ఞాపకాలు ఎప్పుడూ నాతోనే ఉంటాయి**

**పోలాండ్ ప్రధాని**

**దృష్టిలోపం ఉన్న చిన్నారులను సంరక్షిస్తున్న కేంద్రానికి వెళ్లిన డొనాల్డ్ వారిని చూసి చలించిపోయారు.**

'జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా, పరిస్థితులు ఎంతలా మారినా మదిలోని కొన్ని జ్ఞాపకాలు మాత్రం ఏళ్ల తరబడి మనతోనే ఉంటాయి. ఏ కాలం ఏ విధి వాటిని మన నుంచి దూరం చేయలేవు' అని అంటారు. సరిగ్గా పోలాండ్? ప్రధానమంత్రి డొనాల్డ్ టుస్క్‌కి అదే జరిగింది. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన ఆయనకు ఓ మధురాతి అనుభవం ఎదురైంది. 16 సంవత్సరాల క్రితం భారత్?ను సందర్శించినపుడు జరిగిన భావోద్వేగభరితమైన సంఘటనను ఆయన గుర్తుచేసుకున్నారు.

**ఇంతకీ అదేంటంటే!**

ఫ్రాన్స్, పోలండ్‌కు చెందిన కొంతమంది ఏర్పాటుచేసిన అంధుల సంరక్షణ కేంద్రాన్ని 16 ఏళ్ల క్రితం బెంగళూరు పర్యటనకు వచ్చిన డొనాల్డ్ టుస్క్ సందర్శించారు. దృష్టిలోపం ఉన్న చిన్నారులను సంరక్షిస్తున్న కేంద్రానికి వెళ్లిన డొనాల్డ్ వారిని చూసి చలించిపోయారు. తాజాగా మళ్లీ భారత్ పర్యటనకు వచ్చిన టుస్క్ మరోసారి ఆ కేంద్రాన్ని సందర్శించారు. పోలండ్ జాతీయగీతంలోని పదాలను పిల్లలు గుర్తుంచుకోవడాన్ని చూసి టుస్క్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాసేపు ఆ పిల్లలతో ముచ్చటించారు. అలాగే, అప్పటి వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు.అందులో "సరిగ్గా 16 ఏళ్ల క్రితం ఈ కేంద్రాన్ని పోలండ్ ప్రతినిధి బృందంతో కలిసి నేను ఈ కేంద్రాన్ని సందర్శించాను. ఆ సమయంలో చిన్నారులు మా దేశ జాతీయగీతం పాడటం చూసి ఆశ్చర్యపోయాం. పిల్లలు





పోలిష్ జాతీయ గీతాన్ని పాడినప్పుడు మా కళ్లలో నీళ్లు తిరిగాయి. నేడు వారంతా పెద్దవారయ్యారు. కానీ వారికి ఇప్పటికీ 'మజురెక్ డాబ్రోవ్స్కీగో' (పోలిష్ జాతీయ గీతం)లోని పదాలు గుర్తున్నాయి. ఈరోజు వారిని చూసిన తర్వాత కళ్లలో నీళ్లు తిరిగాయి" అని ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. టుస్క్ పోస్ట్ చేసిన వీడియోలో గులాబీ రంగు దుస్తులు ధరించిన పిల్లలు పోలాండ్ జాతీయ గీతం పాడారు. అనంతరం టుస్క్ వారికి అభినందించి బహుమతులు అందించారు.

**మూడు రోజుల పర్యటనకు భారత్‌కు విచ్చేసిన టుస్క్**

టుస్క్ అక్టోబర్ 21 నుంచి 23 వరకు మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం భారత్?కు వచ్చారు. అక్టోబర్ 21న దేశానికి చేరుకున్నారు. మరుసటి రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌లను కలిశారు. పలు కీలక విషయాలపై చర్చలు జరిపారు. అనంతరం రెండు దేశాలు కలిసి నాలుగు అంశాలపై ప్రకటన చేశాయి. అందులో వాణిజ్యం రెట్టింపు, రక్షణ రంగ పరిశ్రమల ఏర్పాటుపై చర్చలు, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం వంటివి ఉన్నాయి. వీటితో పాటు ఇరుదేశాల మధ్య విస్తృత రక్షణ బంధానికి బాటలు పడ్డాయి. అంతరిక్ష, అణు ఇంధన రంగాల్లోనూ మరింతగా సహకరించుకోవాలని కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. దీంతోపాటు వాణిజ్యాన్ని ఇప్పుడున్న దానికి రెట్టింపు చేస్తూ 2030 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. పోలండ్‌తో కలిసి రక్షణ, అంతరిక్ష, అణు ఇంధన రంగాల్లో అభివృద్ధి, తయారీకి కృషి చేయాలని నిర్ణయించామని మోదీ పేర్కొన్నారు. కీలక ఖనిజాలు, బొగ్గు రంగాల్లోనూ సహకరించుకోవాలని అంగీకరించినట్లు చెప్పారు. రష్యా- ఉక్రెయిన్?తో పాటు పశ్చిమాసియాల్లో శాంతి సాధనకు జరిగే ఎటువంటి అర్థవంతమైన ప్రయత్నాలకైనా పూర్తి మద్దతిస్తామని మోదీ స్పష్టం చేశారు. భారత్, పోలండ్ దేశాలు ప్రజాస్వామ్య విలువలను నమ్ముతాయని, చట్టాలను గౌరవిస్తాయని అన్నారు. అదే సమయంలో మోదీపై టుస్క్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన తన స్నేహితుడని చెప్పుకోవడం గర్వంగా ఉందని అన్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జామ్‌నగర్, కొల్హాపూర్ రాజ కుటుంబాలు పోలండ్‌కు చెందిన వేల మంది పిల్లలు, ప్రజలకు ఆశ్రయమివ్వగా, 2022లో ఉక్రెయిన్-రష్యా యుద్ధం ప్రారంభమైనప్పుడు అదే తరహాలో భారతీయులను తరలించేందుకు పోలండ్ సహకరించిందని మోదీ చెప్పారు.

## ఫ్రాన్స్ నిరసనల్లో అరాచకం.. దుకాణాల లూటీ..

ఫ్రాన్స్‌లో ఇటీవల చెలరేగిన అల్లర్ల నేపథ్యంలో చోటుచేసుకున్న దుకాణాల లూటీ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. నిరసనకారులు, దుండగులు దోచుకున్న ఖరీదైన లగ్జరీ వస్తువులను ప్రముఖ ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లలో అమ్మకానికి పెట్టడం తీవ్ర కలకలం రేపుతోంది. దీంతో అప్రమత్తమైన ఫ్రాన్స్ ప్రభుత్వం, ఈ అక్రమ అమ్మకాలను అడ్డుకునేందుకు కఠిన చర్యలు చేపట్టింది. ఫ్రాన్స్ వాణిజ్య శాఖ మంత్రి సెర్జ్ పాపిన్ ప్రకారం, దేశవ్యాప్తంగా జరిగిన అల్లర్లలో సుమారు 3,000 రిటైల్ దుకాణాలు ధ్వంసం లేదా దోపిడీకి గురయ్యాయి. ముఖ్యంగా పారిస్‌లోని లెస్ హాల్స్ జిల్లాలో ఉన్న హెర్మేస్, లూయిస్ విట్టన్, ది నార్త్ ఫేస్ వంటి ప్రముఖ బ్రాండ్ల ఫ్లాగ్‌షిప్ స్టోర్లు తీవ్రంగా నష్టపోయాయి. దుకాణాల్లో దోపిడీ జరిగిన కొద్ది గంటల్లోనే, డిజైనర్ హ్యాండ్‌బ్యాగులు, ఖరీదైన సౌందర్య సాధనాలు, కాస్మెటిక్స్ వంటివి వింటెడ్, అమెజాన్, లెబాన్‌కాయిన్ వంటి ఆన్‌లైన్ సైట్లలో అమ్మకానికి ప్రత్యక్షమయ్యాయి. ఈ పరిణామంతో ఫ్రాన్స్ ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగింది. వాణిజ్య మంత్రి సెర్జ్ పాపిన్, డిజిటల్ వ్యవహారాల మంత్రి అన్నే లే హెనాఫ్.. వింటెడ్, అమెజాన్, ఈబే, మెటా, టిక్‌టాక్ వంటి సంస్థల ప్రతినిధులతో అత్యవసర వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఆయా ప్లాట్‌ఫామ్‌లపై ఉన్న దొంగసొత్తుకు సంబంధించిన లిస్టింగులను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన వింటెడ్, తమ ప్లాట్‌ఫామ్‌పై దొంగిలించిన వస్తువుల అమ్మకాల పట్ల "జీరో టాలరెన్స్" విధానాన్ని అనుసరిస్తామని తెలిపింది. తమ సైట్‌లో అసాధారణ రీతిలో లగ్జరీ వస్తువుల లిస్టింగులు పెరిగినట్లు గుర్తించామని, అధికారులతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొంది. మరోవైపు, ఈబే కూడా తమ వద్ద దొంగసొత్తు అమ్మకాలను నిషేధించామని, అనుమానాస్పద ఖాతాలను గుర్తించేందుకు ప్రత్యేక అల్గారిథమ్‌లు, పరిశోధకుల బృందాలు ఉన్నాయని వెల్లడించింది. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మాట్లాడుతూ.. దోపిడీలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఫ్రెంచ్ చట్టాల ప్రకారం, దొంగసొత్తును కలిగి ఉండటం, అమ్మడం లేదా బదిలీ చేయడం వంటి నేరాలకు పాల్పడితే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 375,000 యూరోల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

## వస్తోంది తుపాను కాదు.. అతి తీవ్ర తుపాను

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది వేగంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఇది రానున్న కొద్ది రోజుల్లో 'అతి తీవ్ర తుపాను'గా మారి రాష్ట్రంపై పెను ప్రభావం చూపనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్టోబర్ 28న బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, యానాం తీర ప్రాంతాలకు 'ప్రీ-సైక్లోన్ వాచ్' జారీ చేసింది. న్యూఢిల్లీలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం శనివారం విడుదల చేసిన ప్రత్యేక బులెటిన్ ప్రకారం.. ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది ప్రస్తుతం విశాఖపట్నానికి ఆగ్నేయంగా 820 కిలోమీటర్లు, కాకినాడకు 910 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం తొలుత దక్షిణ దిశగా కదిలి, అక్టోబర్ 25న తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. ఆ తర్వాత దిశ మార్చుకుని పశ్చిమ-వాయవ్య దిక్కుగా ప్రయాణించి మరింత శక్తిని పుంజుకోనుంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ వ్యవస్థ అక్టోబర్ 26 నాటికి తుపానుగా, 27 నాటికి తీవ్ర తుపానుగా, 28వ తేదీ ఉదయం నాటికి అతి తీవ్ర తుపానుగా మారుతుంది. అక్టోబర్ 28వ తేదీన ఉదయం 11:30 గంటల ప్రాంతంలో బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఆ సమయంలో గాలి వేగం గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తుపాను ఏర్పడటానికి, అది బలపడటానికి సముద్రంలో పరిస్థితులు అత్యంత అనుకూలంగా ఉన్నాయని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 29-30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండటం, మాడెన్-జూలియన్ ఆసిలేషన్ (ఎంజేఓ) వంటి వాతావరణ అంశాలు ఈ తుపాను తీవ్రతను పెంచేందుకు దోహదం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వాతావరణ నమూనాలు (మోడల్స్) కూడా ఈ తుపాను ఏపీ తీరం వైపే వస్తుందని, అతి తీవ్రంగా మారుతుందని ఏకాభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. కొన్ని నమూనాలు ఒడిశా లేదా తమిళనాడు వైపు సూచించినప్పటికీ, అందుకు అవకాశాలు తక్కువ అని భావిస్తున్నారు. ప్రస్తుత అంచనాల కచ్చితత్వంపై వాతావరణ శాఖ స్పందించింది. తుపాను మార్గం, తీవ్రతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సమాచారాన్ని అందిస్తామని తెలిపింది. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు, సముద్రపు అలల ఉద్ధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.

## మోదీ ఫొటోకు క్షుద్రపూజలు!

ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను ఉపయోగించి, శ్మశానవాటిక సమీపంలో క్షుద్రపూజలు చేస్తున్నట్లు ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనితో పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. "సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోలో, దోరిఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సరయూ నదీ తీరాన ప్రధాని మోదీ ఫొటో చుట్టూ కొబ్బరికాయలు, నిమ్మకాయలు పెట్టారు. నారింజ రంగు పొడితో ముగ్గులు వేసి ఉన్నాయి. ఈ వీడియో ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీస్తున్నాం. ఘటన జరిగిన ప్రదేశం నుంచి కూడా ఆధారాలు సేకరిస్తున్నాం. అలాగే చుట్టుపక్కల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నాం. గుర్తు తెలియని నిందితులపై భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశాం" అని ఘోసీ సర్కిల్ ఆఫీసర్ సత్యేంద్ర భూషణ్ తివారీ చెప్పారు. నదీతీరాన ప్రధాని ఫొటోను, పూజా సామగ్రిని ఎవరు ఉంచారు సోషల్ మీడియాలో ఈ వీడియో ప్రచారం చేయడం వెనుకున్న వారి ఉద్దేశం ఏమిటి అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఢిల్లీలో అత్యుత్తమ గాలి నాణ్యత నమోదు..

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యంపై ప్రభుత్వాలు సాగిస్తున్న పోరాటం సత్ఫలితాలనిస్తోంది. శనివారం నాడు (అక్టోబరు 24) నగరంలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 191 వద్ద 'మోడరేట్' కేటగిరీలో నమోదైందని, ఇది గత దశాబ్ద కాలంలో నమోదైన అత్యుత్తమ గాలి నాణ్యత అని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా ప్రకటించారు. కోవిడ్-19 ప్రభావిత కాలాన్ని మినహాయిస్తే, పదేళ్లలో ఇదే అత్యంత మెరుగైన ఏక్యూఐ అని ఆయన అన్నారు. వాయు కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం చేస్తున్న నిరంతర పోరాటంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆయన అభివర్ణించారు. గత గణాంకాలను పరిశీలిస్తే, అక్టోబర్ 24న 2024లో ఏక్యూఐ 306గా, 2025లో 275గా నమోదైందని, ఈ ఏడాదది 191కి తగ్గడం గణనీయమైన పురోగతిని సూచిస్తోందని మంత్రి వివరించారు. కాలుష్య నివారణకు చేపట్టిన స్థిరమైన చర్యలు, కఠినమైన అమలు, వివిధ ప్రభుత్వ ఏజెన్సీల సమన్వయంతో కూడిన జోక్యం వల్లే ఈ సానుకూల మార్పు సాధ్యమైందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేఖా గుప్తా నాయకత్వంలో ఢిల్లీ ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు సమగ్రమైన, కార్యాచరణ-ఆధారిత విధానాన్ని అవలంబిస్తోందని సిర్సా పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నిబంధనల అమలు, రెగ్యులర్ తనిఖీలు, జిల్లా స్థాయి సమీక్షలు, టెక్నాలజీ ఆధారిత పర్యవేక్షణ వంటి బహుముఖ వ్యూహాలతో కాలుష్య కారకాలను మూలాల వద్దే అరికట్టడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. గాలి నాణ్యతలో ఈ మెరుగుదల ప్రభుత్వ నిరంతర కృషి, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఢిల్లీ నివాసితుల సమష్టి సహకారం వల్లే సాధ్యమైందని మంత్రి అన్నారు. స్వచ్ఛమైన గాలి కోసం సాగుతున్న ఈ ప్రచారానికి మద్దతిస్తున్న ఢిల్లీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గాలి నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. కాలుష్య నియంత్రణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని సంబంధిత శాఖలను ఆదేశించినట్లు స్పష్టం చేశారు. జవాబుదారీతనం, సమర్థవంతమైన అమలు, ప్రజా భాగస్వామ్యంతో ఈ ప్రచారాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తామని సిర్సా పునరుద్ఘాటించారు. కాలుష్య నివారణ చర్యలను ముమ్మరం చేయడంలో భాగంగా, గత 24 గంటల్లో ప్రభుత్వం చేపట్టిన కీలక చర్యల వివరాలను కూడా వెల్లడించారు. వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు 9,883 వాహనాలకు చలాన్లు విధించారు. గుర్తించిన ప్రాంతాల నుంచి 12,702 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారు. రోడ్లపై దుమ్ము ధూళిని నియంత్రించేందుకు 1,075 కిలోమీటర్ల మేర నీటిని చల్లారు. 2,223 మెట్రిక్ టన్నుల నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను తరలించడంతో పాటు, 2,810 కిలోమీటర్ల రోడ్లను మెకానికల్ స్వీపింగ్ ద్వారా శుభ్రం చేశారు.

# మీ పెట్టుబడులు రెట్టింపు చేయండి

-మొదటిపేజీ తరువాయి

శత్రువులు యుద్ధానికి దిగకుండా నిరోధించే శక్తి కూడా మనకు ఒక వ్యూహాత్మక ఆధిక్యాన్ని ఇస్తుంది. దేశ రక్షణ పరిశ్రమకు తెలంగాణ అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా ఎదగాలి. మీ పెట్టుబడులకు నాది పూచీ. మీ పెట్టుబడులకు రెట్టింపు లాభాలు పొందేలా ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. లక్ష్యాన్ని సాధించడానికి నా నుంచి మీకు ఎలాంటి సహకారం కావాలో చెప్పండి. నేను చేస్తాను' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రక్ష ఎక్స్‌పో--2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి తాజ్ ఫలక్‌నుమాలో రక్షణ, వాయు, అంతరిక్ష పరికరాల ఉత్పత్తి సంస్థలకు చెందిన పారిశ్రామికవేత్తలు, రక్షణ రంగ ప్రముఖులకు ఇచ్చిన విందు సందర్భంగా రేవంత్ మాట్లాడారు.

**నైపుణ్య యువత తెలంగాణలో ఉంది...**

'భారత్‌లో హైదరాబాద్ ఒక వ్యూహాత్మకమైన ప్రదేశంగా కీలకమైన స్థానంలో ఉంది. హైదరాబాద్ అత్యంత సురక్షితమైన నగరం. అనేక ముఖ్యమైన పరిశోధనా సంస్థలకు నిలయం. భారత సైన్యం, వైమానిక దళాలకు సంబంధించిన అనేక ముఖ్యమైన వ్యూహాత్మక కేంద్రాలు ఇక్కడున్నాయి. దక్షిణ భారతదేశంలో సముద్రతీరం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ. అయినప్పటికీ, భారత నౌకాదళానికి రాష్ట్రం కీలకమైన సేవలు అందిస్తోంది. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో అత్యంత తక్కువ పౌనఃపున్యాల నౌకాదళ రాడార్ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రక్షణ, వాయు, అంతరిక్ష రంగాల్లోని పరిశ్రమల్లో పనిచేయడానికి అత్యంత నిపుణులైన యువత అవసరం ఉందని, ఆ యువత తెలంగాణలో లభిస్తారని చెప్పారు. అందుకోసం తాము స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి.. దానిని పారిశ్రామికవేత్త చేతిలో పెట్టామన్నారు. 'రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ లేదు. రాజకీయంగా, సైద్ధాంతికంగా భిన్నాభిప్రాయాలున్నా.. పెట్టుబడులు, అభివృద్ధి విషయంలో మాకు ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. కీలక రంగాల్లో ఉన్న వారంతా పెద్ద పెద్ద లక్ష్యాలతో ఆలోచనలు చేయాలి. మన దగ్గర తెలివైన, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అవసరమైన వనరులున్నాయి. త్వరలోనే ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0ను విడుదల చేయబోతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రం 2047 నాటికి మూడు



ట్రిలియన్‌ల ఎకానమీగా మార్చడానికి మీ అందరి సహకారం అవసరమన్నారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరగబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో మిమ్మల్ని మళ్లీ కలుస్తా అని రేవంత్ అన్నారు.

**అంతర్జాతీయ అవకాశాలు: భట్టి**

పెట్టుబడులకు భరోసా, పరిశ్రమలకు నిరంతర విద్యుత్, వేగవంతమైన అనుమతులు, యువతకు నైపుణ్య శిక్షణతో పాటు స్థానిక సంస్థలకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో పెట్టుబడుల ఆకర్షణతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న పరిశ్రమలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పారిశ్రామిక రంగానికి నమ్మకమైన విద్యుత్ సరఫరా, పటిష్టమైన ఆర్థిక ప్రణాళికలు, పారదర్శకమైన ప్రభుత్వ విధానాలు కీలకమని చెప్పారు.

**తెలంగాణ కీలక పాత్ర: మంత్రి ఉత్తమ్**

అంతర్జాతీయ ఏరోస్పేస్ సంస్థలు, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, ప్రత్యేక విడిభాగాల తయారీ పరిశ్రమలతో హైదరాబాద్‌లో బలమైన పారిశ్రామిక వ్యవస్థ ఏర్పడిందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. స్వదేశీ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, దేశీయ తయారీని విస్తరించడం, అంతర్జాతీయంగా పోటీపడగల పారిశ్రామిక సరఫరా వ్యవస్థలను నిర్మించడం వంటి భారతదేశ లక్ష్యాల సాధనలో తెలంగాణ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

**కొత్త చాప్టర్ ప్రారంభం: శ్రీధర్‌బాబు**

రాష్ట్రంలో రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లోని పరిశ్రమల కొత్త చాప్టర్ ప్రారంభంకాబోతోందని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో ఎప్పటి నుంచో రక్షణరంగానికి చెందిన పలు పరిశ్రమలను దూరదృష్టితో మన పూర్వీకులు ప్రారంభించారని చెప్పారు. తెలంగాణలో నైపుణ్య యువతకు కొదవ లేదని, అంతర్జాతీయ సంస్థలకు సరిపడా నిపుణులను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, స్కైరూట్ సీఈవో పవన్‌కుమార్, భారత్‌ఫోర్జ్ అధిపతి బాబా కల్యాణ్, రక్షణ రంగ నిపుణులు, భారత సాయుధ దళాల అధికారులు మాట్లాడారు. రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్ష, అంతర్గత భద్రత రంగాలకు చెందిన 90కిపైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీల ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి వృథాకు పాల్పడితే రూ.5 వేల జరిమానా

హైదరాబాద్ నగరంలో తాగునీటి వృథాపై జలమండలి కఠిన చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. జలమండలి ట్యాంకర్ల ద్వారా జరిగే నీటి వృథాపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎండీ అశోక్ రెడ్డి, వృథాను నివారించేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేశారు. ట్యాంకర్ల ద్వారా నీటి వృథాకు పాల్పడితే నవంబర్ 1 నుంచి సంబంధిత ట్యాంకర్ యజమానికి రూ.5 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అదే ట్యాంకర్ రెండో సారి నిబంధనలు ఉల్లంఘిస్తే, రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. నీటి లీకేజీలు, మూతలు లేని ట్యాంకర్లను ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద ఉపయోగించవద్దని అధికారులను అశోక్ రెడ్డి ఆదేశించారు.

**బాధ్యతగా వ్యవహరించాలి**

ట్యాంకర్లపై మూతలు సరిగా లేకపోవడం వల్ల రవాణా సమయంలో నీరు రోడ్డుపై వృథాగా పోతున్నట్లు జలమండలి గుర్తించింది. ఈ నేపథ్యంలో ట్యాంకర్లలో నీటిని నింపడం, రవాణా సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలు అమలు చేయాలని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. ట్యాంకర్లలో నీటిని నింపే ముందు లీకేజీలు, మూతల పరిస్థితిని పరిశీలించాలని, లోపాలను గుర్తిస్తే వాటిని సరిచేసే వరకు నీటిని నింపరాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని



ఎండీ అశోక్ రెడ్డి సూచించారు.

**నీరు, విద్యుత్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు**

ఎల్‌నినో కారణంగా నీటి ఎద్దడి, తీవ్రమైన తాగునీటి కొరతను అధిగమించడం కోసం హైదరాబాద్ జలమండలి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది. జలమండలి పరిధిలోని అన్ని కార్యాలయాల్లో నీరు, విద్యుత్ వినియోగాన్ని కనీసం 20% మేర తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నీటి పొదుపును ప్రజా ఉద్యమంగా మార్చాలంటే, ముందుగా జలమండలి కార్యాలయాల్లోనే ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో నీరు, విద్యుత్ పొదుపునకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జలమండలి కార్యాలయాల్లో ఎయిర్ కండిషనర్ల ఉష్ణోగ్రతను తప్పనిసరిగా 25 డిగ్రీల సెల్సియస్ వద్దే ఉంచాలని, సాయంత్రం 5 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని నిలిపివేయాలని స్పష్టం చేశారు. ఏసీల నుంచి వెలువడే నీటిని వృథాగా పోనివ్వకుండా సేకరించి మొక్కల పెంపకం, శుభ్రత, తాగునీరు అవసరం లేని పనులకు పునర్వినియోగించాలని సూచించారు.

**పబ్‌కు రూ.20 వేల జరిమానా**

తాగునీటికి ఉపయోగించాల్సిన మంచినీటిని చాలా మంది ఇళ్ల ముందు రోడ్లు కడగడానికి, కార్లు, బైక్?లు వాష్ చేయడానికి వాడుతున్నారు. కమర్షియల్ పబ్‌లు, హోటళ్లలో ఇష్టానుసారంగా వృథా చేస్తున్నారు. ఈ కారణంగా ఇటీవల జూబ్లీహిల్స్? రోడ్? నంబర్?-45 లోని ఫోర్ ఫాదర్స్ పబ్‌కు జలమండలి రూ.20 వేల జరిమానా విధించింది. నీటి దుర్వినియోగానికి పాల్పడిన ఆ పబ్‌కు తాగునీటి కనెక్షన్?ను తొలగించారు. కమర్షియల్ వాటర్ ట్యాంకర్ల సరఫరా కూడా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

**ఈ నంబర్లకు ఫిర్యాదు చేయాలి**

హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్‌లలో నీటిని వృథా చేస్తే కనెక్షన్లు కట్ చేస్తామని జలమండలి అధికారులు హెచ్చరించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి చుక్క పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటి వృథాపై ఫొటోలు, వీడియోల ద్వారా 99499 30003 వాట్సాప్ నంబర్, 155313 కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# హైదరాబాద్ చెరువులకు మహర్దశ

## పర్యాటక కేంద్రాలుగా తమ్మిడికుంట, సున్నం చెరువులు!

హైదరాబాద్ నగరంలోని చెరువులు ఆక్రమణల చెర నుంచి విముక్తి పొంది, పునరుజ్జీవం దిశగా అడుగులు వేస్తున్నాయి. నగరంలోని జలవనరులను పరిరక్షించడంతోపాటు వాటిని ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు హైడ్రా చర్యలు చేపడుతోంది. ఇప్పటికే వందకుపైగా చెరువుల్లో ఆక్రమణలను తొలగించగా, తొలి రెండు దశల్లో 20 చెరువులను అభివృద్ధి చేస్తోంది. వీటిలో మూడు చెరువుల అభివృద్ధి పనులు పూర్తికావడంతో అవి ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా మాదాపూర్‌లోని తమ్మిడికుంట, సున్నం చెరువులు కూడా ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి.

**ప్రారంభోత్సవానికి సిద్ధమైన చెరువులు**

తమ్మిడికుంట, సున్నం చెరువుల అభివృద్ధి పనులను సైబరాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ జి.సృజన, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. చెరువుల కట్ట చుట్టూ తిరుగుతూ కాలిబాటలు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు, బోటింగ్ సదుపాయాలను తనిఖీ చేశారు. పనుల పురోగతిని సమీక్షించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ రెండు చెరువులను నెలాఖరున లేదా నవంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

**బెంగళూరు నమూనాలో అభివృద్ధి పనులు**

బెంగళూరు నమూనాను అనుసరిస్తూ హైదరాబాద్ నగర



అవసరాలకు అనుగుణంగా హైడ్రా చెరువులను అభివృద్ధి చేస్తోంది. చెరువుల చుట్టూ విశాలమైన కట్టలు నిర్మించడంతోపాటు వాటి పొడవునా పూల మొక్కలు, కాలిబాటలు, కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో నడక సాగించేందుకు వీలుగా పార్కులు, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు. అలాగే చెరువుల్లోకి వరద నీరు చేరే ప్రాంతాల్లో పైపులైన్లు ఏర్పాటు చేసి, సెడిమెంటేషన్ ప్లాంట్ల ద్వారా నీటిలోని మట్టి, మలినాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

**నీటి నిల్వ సామర్థ్యం పెంపుపై దృష్టి**

అంబర్‌పేట బతుకమ్మకుంట, కూకట్‌పల్లి నల్లచెరువు, బమ్‌రుఖ్‌నుద్దౌలా చెరువుల్లో ఈ విధానం మంచి ఫలితాలనిచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఉప్పల్ నల్ల చెరువులోనూ వరద నీరు చేరడంతో నీటి కళ సంతరించుకుంది. మరోవైపు చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతున్నారు. కొన్ని చెరువుల్లో మూడు నుంచి ఐదు మీటర్ల లోతు వరకు పూడికను తొలగిస్తున్నారు.

**హైటెక్‌సిటీ ప్రాంతానికి పర్యావరణ ఉపశమనం**

మాదాపూర్‌లోని తమ్మిడికుంట, సున్నం చెరువులు స్థానికంగా కీలకమైన జలవనరులు. వీటిలోని బోరుబావుల నుంచి హాస్టళ్లు, వాణిజ్య భవనాలకు ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేవారు. అయితే ఆక్రమణల తొలగింపు అనంతరం నిర్వహించిన నీటి పరీక్షల్లో ప్రమాదకర స్థాయిలో భార లోహాలు ఉన్నట్లు తేలడంతో అధికారులు ఆయా బోరుబావులను మూసివేశారు. చెరువుల్లోని మురుగు, చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ రెండు చెరువులను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడం ద్వారా స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడంతోపాటు నగర పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని హైడ్రా లక్ష్యంగా పెట్టుకుంది.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియ సుదీర్ఘకాలం నిలిచిపోయిందని తెలిపారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగిన తర్వాత కూడా గతంలో ఈ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8వ తేదీన రవీంద్ర భారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి భూమిని సొసైటీకి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల నేపథ్యంలో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావడంతో ఈ అంశానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రి వెల్లడించారు.

**కాంగ్రెస్ పాలనలోనే ఇస్తాం**

"జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పునరావృతం కాకుండా, చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంద"ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని మరోసారి కాంగ్రెస్ పాలనలోనే ఇస్తామని స్పష్టం చేశారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరేలా, అందరికీ ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

## కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్:

-మొదటిపేజీ తరువాయి

నిధుల విడుదలకు అవసరమైన పరిపాలనాపరమైన ప్రక్రియలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శులతో నిరంతరం సమన్వయం సాధించడం ద్వారా నిధుల విడుదలలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించుకోవాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో తానే స్వయంగా చర్చిస్తానని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర పథకాల ద్వారా గరిష్ట ప్రయోజనాలను పొందడమే లక్ష్యంగా ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు మహేశ్ దత్ ఎక్కా, దాన కిశోర్, రాహుల్ బొజ్జా, సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాలకు బీఆర్ఎస్ నేతలే కారణం

-మొదటిపేజీ తరువాయి

ఆయనకే అప్పగించాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తప్పిదాలు, అవినీతితోనే కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ. లక్ష కోట్లు ఖర్చయిందని.. మళ్లీ వారి వల్లే బరాజ్‌ల పునరుద్ధరణకు మరో రూ. 2--3 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందని తప్పుబట్టారు. మంత్రి గడ్డం వివేక్‌తో కలిసి శనివారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మరమ్మతులు పూర్తయ్యే వరకు మూడు బరాజ్‌ల గేట్లు ఎత్తిపెట్టాలని ఎన్డీఎస్‌ఏ కోరిందని.. దీంతో నీటిని ఎత్తిపోయడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. మేడిగడ్డ బరాజ్‌కు 18--19 కి.మీ.ల దూరంలోని కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలంటే బరాజ్ గేట్లు దింపాల్సి ఉంటుందన్నారు. వర్షాల్లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే బీఆర్ఎస్ నేతలు సంతోస్తున్నారని విమర్శించారు. తప్పుడు ప్రచారంలో జోసెఫ్ గోబెల్స్‌ను ఎన్నోరెట్లు మించిపోయిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు వారి పేర్ల ముందు గోబెల్స్ పేరు చేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెచి?చన అప్పులు సరిగ్గా ఖర్చు చేసి ఉంటే తెలంగాణ రైతాంగానికి ఇంత నష్టం జరిగేది కాదని ఉత్తమ్ పేర్కొన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు ఉపయోగంలో లేకపోయినా గతేడాది దేశంలోనే అత్యధికం ధాన్యం పండించిన, సమీకరించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.

**రైతుల కష్టాలకు బీఆర్ఎస్ నేతలే కారణం..**

తెలంగాణ రైతాంగ ఇబ్బందులకు కారకులైన వారే ఉల్టా చోర్ కోత్వాల్‌కు డాంటే తరహాలో రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఉత్తమ్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత--చెవెళ్ల ప్రాజెక్టును యథాతథంగా పూర్తి చేసి ఉంటే ఎన్ని ఎల్‌నినోలు వచి?చనా ఉత్తర తెలంగాణ సస్యశామలంగా ఉండేదన్నారు. రూ. 38 వేల కోట్లతో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టును కమీషన్ల కక్కుర్తితో రీడిజైన్ చేసి రూ. 1.5 లక్షల కోట్లకు పెంచారని తప్పుబట్టారు. రూ. 38 వేల కోట్లతో ప్రాణహిత--చెవెళ్లను పూర్తి చేసి ఉంటే మిగిలిన నిధులతో పాలమూరు--రంగారెడ్డి, ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, దేవాదుల, సీతారామ ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. ప్రాణహిత-చెవెళ్ల ప్రాజెక్టు మూలాన్ని తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మూలాన్ని జూరాల నుంచి శ్రీశైలానికి తరలించి కేసీఆర్ ఘోర తప్పిదానికి పాల్పడ్డారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని, నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసింది కేసీఆర్, ఇతరులేనని మంత్రి ఉత్తమ్ విమర్శించారు.

## హైదరాబాద్‌లో లెదర్ కామన్ ఫెసిలిటీ సెంటర్

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో లెదర్ ఇండస్ట్రీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ఔత్సాహిక ఎస్సీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు గచ్చిబౌలిలో ప్రత్యేకంగా కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అలాగే కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రుక్మాపూర్ లో సుమారు వేయి మందికి ఉపాధి కల్పించేలా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పర్యావరణహిత చర్మశుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పోరేషన్(టీజీఎల్ఐపీసీ) ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి, ఆర్టిజన్లను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఎస్సీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. అంతర్జాతీయ హంగులతో గచ్చిబౌలీలో హబ్ అండ్ స్పోక్ విధానంలో మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్న సీఎఫ్‌సీ ద్వారా రాష్ట్రంలోని ఆర్టిజన్ల ఉత్పత్తులకు అదనపు విలువ(వాల్యూ యాడెడ్)ను జోడిస్తామన్నారు. డిజైనింగ్ మొదలు బ్రాండింగ్ వరకు వారికి మార్గనిర్దేశం చేస్తామన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట, ఆర్మూర్ లో మైక్రో స్మాల్ ఎంటర్ ప్రైజెస్ క్లస్టర్ డెవలెప్ మెంట్ ప్రోగ్రాం (ఎంఎస్ఈసీడీపీ) కింద ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో లిడ్ క్యాప్ కు ఎక్కడెక్కడ భూములు కేటాయించారు... వాటి ప్రస్తుత పరిస్థితి ఏంటనే అంశంపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన నివేదిక అందజేయాలని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, టీజీఎల్ఐపీసీ వీసీ అండ్ ఎండీ ప్రశాంత్ కుమార్, తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంట్ డా.ఆరేపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగాపూర్‌లో గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం

డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన

**కమ్మర్ పల్లి** : ప్రజల సమస్యలను తెలుసుకుని, పోలీసులకు ప్రజలకు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కమ్మర్‌పల్లి పోలీసులు నాగాపూర్ గ్రామంలోశు క్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు కమ్మర్‌పల్లి ఎస్ఐ సీహెచ్. సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువతతో సమావేశమైన ఎస్ఐ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు





పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. యువతలో చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ కోరారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పాలేపు నరసయ్య, గ్రామ సర్పంచ్ కె. అశోక్, ఉపసర్పంచ్, వీడీసీ అధ్యక్షులు, సభ్యులు, గ్రామ కార్యదర్శి, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణం చేపట్టాలి

**కామారెడ్డి** : నీటి సంరక్షణతో పాటు రైతులకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో విబి- జి రామ్.జి పథకం కింద కొనసాగుతున్న వ్యక్తిగత వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాల పెరుగుదలకు, పంటలకు అవసరమైన సాగునీటి లభ్యతకు వ్యవసాయ క్షేత్ర చెరువులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నీటి లభ్యతను పెంచుకోవడంతో పాటు పంటల దిగుబడిని మెరుగుపరుచుకోవడానికి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు సింగిని భిక్షపతి తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణం చేపట్టడాన్ని కలెక్టర్ అభినందించారు. ఇతర రైతులు కూడా ఈ విధంగా





ముందుకు రావాలని సూచించారు. అనంతరం వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న కూలీలతో కలెక్టర్ మాట్లాడి, పనుల పురోగతి, కల్పించిన పని దినాలు, పనులు ప్రారంభించిన తేదీ, కూలీల వేతనాల చెల్లింపుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు పరిమాణం, లోతు తదితర వివరాలను పరిశీలించారు.పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామంలోని ఇతర రైతులు కూడా తమ వ్యవసాయ భూముల్లో వ్యవసాయ క్షేత్ర చెరువుల నిర్మాణానికి ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ దామోదర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఎంపీడీఓ సవిత రెడ్డి, ఏడీఏ అపర్ణ, గ్రామ సర్పంచ్ సాయాగౌడ్, సహకార సంఘం చైర్మన్ రాజాగౌడ్, మండల అధికారులు, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూమిలో క్షేత్ర చెరువు నిర్మాణం చేపట్టాలి

**కామారెడ్డి** : నీటి సంరక్షణతో పాటు రైతులకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో వీబీ- జి రామ్.జి పథకం కింద కొనసాగుతున్న వ్యక్తిగత వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాల పెరుగుదలకు, పంటలకు అవసరమైన సాగునీటి లభ్యతకు వ్యవసాయ క్షేత్ర చెరువులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నీటి లభ్యతను పెంచుకోవడంతో పాటు పంటల దిగుబడిని మెరుగుపరుచు కోవడానికి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు సింగిని భిక్షపతి తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణం చేపట్టడాన్ని కలెక్టర్





అభినందించారు. ఇతర రైతులు కూడా ఈ విధంగా ముందుకు రావాలని సూచించారు. అనంతరం వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న కూలీలతో కలెక్టర్ మాట్లాడి, పనుల పురోగతి, కల్పించిన పని దినాలు, పనులు ప్రారంభించిన తేదీ, కూలీల వేతనాల చెల్లింపుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు పరిమాణం, లోతు తదితర వివరాలను పరిశీలించారు.పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామంలోని ఇతర రైతులు కూడా తమ వ్యవసాయ భూముల్లో వ్యవసాయ క్షేత్ర చెరువుల నిర్మాణానికి ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ దామోదర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఎంపీడీఓ సవిత రెడ్డి, ఏడీఏ అపర్ణ, గ్రామ సర్పంచ్ సాయాగౌడ్, సహకార సంఘం చైర్మన్ రాజాగౌడ్, మండల అధికారులు, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి ఇంట్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

ముగ్గురు నిందితుల అరెస్ట్

సీసీ కెమెరాలు, స్థానిక సమాచారం ఆధారంగా దర్యాప్తు

నిందితుల నుంచి రూ.12,000 నగదు స్వాధీనం

అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి** : బిచ్కుంద ఎస్‌హెచ్ఓ జి. రాజు తెలిపిన ప్రకారం బిచ్కుంద గ్రామానికి చెందిన సుంకరి సాయవ్వ ఈ నెల 14వ తేదీన బంధువుల ఇంట్లో జరిగిన కార్యక్రమానికి వెళ్లారు. ఆమె ఇల్లు ఖాళీగా ఉండటాన్ని గమనించిన నిందితులు చోరీకి పథకం వేశారు. ఈ నెల 18వ తేదీ అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి, పెట్టెలో దాచిన రూ.15,000 నగదును అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ పర్యవేక్షణలో, బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, బిచ్కుంద ఎస్‌హెచ్ఓ రాజు ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల పరిశీలనతో పాటు స్థానిక సమాచారం ఆధారంగా నిందితుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. 23.10.2026 సాయంత్రం బిచ్కుంద పోలీసులు రాజుల్ల చౌరస్తా, పరమేశ్వర థియేటర్ సమీపంలో గస్తీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు చోరీకి పాల్పడినట్లు వెల్లడైంది.

**అరెస్టయిన నిందితుల వివరాలు**

1.దాసరి తిరుపతి (33), తండ్రి నర్సింలు, నివాసం




బాన్సువాడ. (ఇతనిపై గతంలో బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 దొంగతనం కేసులు కలవు .)2.చౌహాన్ అర్జున్ (29), తండ్రి రామారావు, నివాసం బిచ్కుంద. (ఇతనిపై గతంలో బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులు కలవు .)3.చౌహాన్ సురేష్ (34), తండ్రి సకారామ్, నివాసం బిచ్కుంద.నిందితులు మద్యానికి అలవాటుపడి, డబ్బుల కోసం చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వారి వద్ద నుంచి చోరీకి ఉపయోగించిన ఒక ఇనుప రాడ్‌తో పాటు చోరీ చేసిన నగదులో మిగిలిన రూ.12,000ను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీ కేసును సమర్థవంతంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసిన బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్‌హెచ్ఓ రాజు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు. నేరాల నియంత్రణకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు.

## కేటీఆర్ ను కలిసిన మాజీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్



**రాజేంద్రనగర్,అక్టోబర్ 24(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ దంపతులు శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై కేటీఆర్ మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ...రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు.డివిజన్ పరిధిలోని పట్టభద్రులందరిని కలిసి ఓటర్లుగా నమోదు చేసేలా ప్రచార నిర్వహించాలని ఆదేశించారన్నారు.మొదటి ప్రాధాన్యత ఓటును బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఇచ్చేలా ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారన్నారు.

## పంట చేతికొచ్చే వేళ కరెంట్ కోతలా.?

రైతుల ఉసురు పోసుకోవద్దు:

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితోనే అన్నదాతలకు కష్టాలు:

బీఆర్ఎస్ విమర్శ

మాసాయిపేటలో రైతులతో కలిసి ఎమ్మెల్యే రాస్తారోకో..హైవేపై కొద్దిసేపు నిలిచిన ట్రాఫిక్

సబ్‌స్టేషన్ లాగ్‌బుక్ తనిఖీ..ఎండిన పంట పొలాలను చూసి ఆవేదన వ్యక్తం చేసిన నేతలు







**మాసాయిపేట,అక్టోబర్24 (సూర్యరేఖ)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని,పంటలు చేతికొచ్చే కీలక తరుణంలో అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తూ అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు.రైతులకు నిరంతర,నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం మాసాయిపేట మండల కేంద్రంలో రైతులతో కలిసి ఆమె44వ జాతీయ రహదారిపై కొద్దిసేపు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ హఠాత్ రాస్తారోకోతో జాతీయ రహదారిపై వాహనాలు కొద్దిసేపు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

**రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఎన్నికల సమయంలో రైతులకు అండగా ఉంటామని,నిరంతర విద్యుత్ ఇస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు,అధికారంలోకి వచ్చాక ఆ మాటలను విస్మరించారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గారు రైతులకు 24గంటల ఉచిత,నాణ్యమైన విద్యుత్ అందించి వ్యవసాయానికి కొండంత అండగా నిలిచారని గుర్తు చేశారు.కానీ నేటి కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో,ఎప్పుడు పోతుందో తెలియక రైతులు సబ్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం విచారకరమన్నారు.

**సబ్‌స్టేషన్ ముట్టడి..ఎండిన పంటల పరిశీలన:**

ఈ ఆందోళనకు ముందు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.అక్కడ విద్యుత్ సరఫరా వివరాలకు సంబంధించిన లాగ్‌బుక్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.కరెంట్ కోతలపై అధికారులను నిలదీస్తూ, సబ్‌స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద రైతులతో కలిసి బైఠాయించి నిరసన తెలిపారు.అనంతరం విద్యుత్ సరఫరా సరిగ్గా లేక,నీరందక ఎండిపోతున్న పంట పొలాలను స్వయంగా పరిశీలించి,రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**అన్నదాతలను తక్షణమే ఆదుకోవాలి:**

పంట చేతికొచ్చే సమయంలో కరెంట్ కోతలు పెట్టడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు కోలుకోలేని నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని,పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని,లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమం మరియు పర్యటనలో బీఆర్ఎస్ మాసాయిపేట మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ బాలేశ్,సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి ,చిట్టిమెల నాగరాజు,లతో పాటు బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదు..

సంక్షేమ హాస్టళ్లకు నాసిరకం సరుకులు..నాకాఫ్ టెండర్ రద్దు చేయాలి

విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్



**మంచిర్యాల,అక్టోబర్25(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు నాకాఫ్ సంస్థ ద్వారా సరఫరా చేస్తున్న సరుకుల నాణ్యతపై సమగ్ర విచారణ జరిపించి, ప్రస్తుత టెండర్‌ను రద్దు చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల వారి ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లాలోని కేజీబీవీ,ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ గురుకులాలు,ఇతర సంక్షేమ హాస్టళ్లకు నాకాఫ్ సంస్థ సరుకులు సరఫరా చేస్తోందని తెలిపారు.విద్యార్థులకు అందించాల్సిన 30రకాల సరుకులకు బదులుగా కేవలం 15రకాల సరుకులే అందుతున్నాయని ఆరోపించారు.సరఫరా అవుతున్న కొన్ని సరుకుల్లో పురుగులు ఉండటం, పుచ్చిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.దీంతో హాస్టళ్ల వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ,వారికి అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో తగిన పర్యవేక్షణ లేకపోవడం విచారకరమన్నారు. నాసిరకం సరుకులను వినియోగిస్తే విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హాస్టళ్లకు సరఫరా చేస్తున్న సరుకుల నాణ్యతను పరిశీలించాలని,సరఫరాలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని కోరారు. ప్రస్తుత నాకాఫ్ సంస్థ టెండర్‌ను రద్దు చేసి,నాణ్యమైన సరుకులను సరఫరా చేసే సంస్థకు బాధ్యతలు అప్పగించేలా కొత్త టెండర్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా ప్రభుత్వం,సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.విద్యార్థుల ఆరోగ్యం,సంక్షేమం పట్ల నిర్లక్ష్యం కొనసాగితే విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బచ్చలి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# రూ.10కోట్లతో విశ్వనాథ ఆలయ పునర్నిర్మాణం..





ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ..

2027గోదావరి పుష్కరాలకు భక్తులకు మెరుగైన సౌకర్యాలు..

**మంచిర్యాల,అక్టోబర్24(సూర్యరేఖ)** మంచిర్యాల నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన పట్టణంలోని విశ్వనాథ ఆలయ పునర్నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవతో ఆలయాన్ని ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు.ఆలయ పునర్నిర్మాణానికి తొలి విడతలో రూ.5కోట్లతో పనులు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో దేవాదాయ,ధర్మాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,ఆర్డీవో శ్రీనివాస్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ తదితరులు శనివారం విశ్వనాథ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించి,పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. ఆలయాన్ని భక్తులకు మరింత సౌకర్యవంతంగా,వైభవంగా తీర్చిదిద్దే దిశగా చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లు..

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని మంచిర్యాల విశ్వనాథ ఆలయంతో పాటు గూడెంలోని శ్రీసత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి,పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేపడుతోందని అధికారులు తెలిపారు.అనంతరం పట్టణంలోని కాలేజీ రోడ్డులో గోదావరి పుష్కరాల ఘాట్ నిర్మాణ పనులను పరిశీలించారు.

మహాప్రస్థానం సందర్శన..

అనంతరం గోదావరి తీరంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో నిర్మించిన మహాప్రస్థానాన్ని దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు సందర్శించారు.అక్కడి సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,ఈవో ముక్తరవి,మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ గుండ సుధాకర్,ఆలయ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు,సంబంధిత అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో వైభవంగా నాభిశిల (బొడ్డురాయి)పుష్కర 12వ వార్షికోత్సవం..





పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,అక్టోబర్24(సూర్యరేఖ)** ఉప్పల్‌లో ఘనంగా నిర్వహించిన నాభిశిల (బొడ్డురాయి)పుష్కర 12వ వార్షికోత్సవ వేడుకల్లో ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...”నాభిశిల (బొడ్డురాయి)పుష్కర 12వ వార్షికోత్సవాన్ని ఇంత వైభవంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులు,పెద్దలు, సేవకులు,భక్తులందరికీ నా హృదయపూర్వక అభినందనలు.ఈ పవిత్ర వార్షికోత్సవ సందర్భంగా ఉప్పల్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను”అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు గంటంబొట్ల వెంకటరమణ శర్మ(కన్నయ్య),శ్రీకర్ శర్మ,తెల్కల మోహన్ రెడ్డి, పూజల ప్రభాకర్,చింతం వెంకటేష్,లింగంపల్లి రామకృష్ణ,సుంకు శేఖర్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, మంద మురళీకృష్ణరెడ్డి,వర్కాల మదన్ గౌడ్, సత్తిరెడ్డి,ఆల్వాల్ భాస్కర్,జనగామ రామకృష్ణ, అనిల్, తోకట రాజు,కుమార్,నరేష్ ముదిరాజ్,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి,జితేందర్ రెడ్డి,బాబీతో పాటు బొడ్డురాయి కమిటీ సభ్యులు మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా చంద్రకాంత్..



**మంచిర్యాల,అక్టోబర్24(సూర్యరేఖ)** జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా కార్యదర్శిగా జైపూర్ మండలం రామారావుపేట గ్రామానికి చెందిన పెద్దల్ల చంద్రకాంత్ నియమితులయ్యారు. బీసీ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ,బీసీ భావజాల వ్యాప్తికి కృషి చేస్తున్న ఆయనను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ...సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో భాగంగా చంద్రకాంత్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.నూతనంగా నియమితులైన పెద్దల్ల చంద్రకాంత్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీల ఐక్యత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.బీసీల హక్కుల సాధన,రాజకీయ చైతన్యం పెంపొందించడం,బీసీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు.తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## స్థానికుల సమస్యలే ప్రాధాన్యం..నాలా పరిస్థితిని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు మంద జగన్





**సికింద్రాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** బౌద్ధనగర్ డివిజన్‌లోని ఈశ్వరీబాయి నగర్, ఏఆర్‌కేనగర్ మధ్య ఉన్న నాలాలో చెత్త పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వెంటనే ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు,మాజీ వార్డు మెంబర్ మంద జగన్ అక్కడికి చేరుకొని నాలా పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ...నాలాలో పేరుకుపోయిన చెత్తను తొలగించి,మురుగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత దృష్ట్యా అధికారులు ఈ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేయాలని పేర్కొన్నారు.

## అర్హులైన పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కావాలి..

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం..

3వ వార్డు కౌన్సిలర్ పానుగోతు రాములు

**మరిపెడ,అక్టోబర్24(సూర్యరేఖ)** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మరిపెడ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ పానుగోతు రాములు పిలుపునిచ్చారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని 3వ వార్డులో ఉమ్మడి ఖమ్మం--వరంగల్--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై శనివారం ఆయన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పానుగోతు రాములు మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుఎంతో కీలకమని,అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ వివరాలను నమోదు చేసుకుని ఓటు హక్కును పొందాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్ సూచనల మేరకు వార్డులోని అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.అర్హులైన పట్టభద్రులెవరూ ఓటరు నమోదును నిర్లక్ష్యం చేయకుండా,నిబంధనల ప్రకారం తమ పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతగిరి శ్రీను,నాయకులు జినుక ముత్తయ్య,జినుక ఉదయ్,బోర లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలి..



రాజీవ్ చౌక్‌లో కల్వర్టు,డ్రైనేజీ పనులను పరిశీలించిన చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి



**రామకృష్ణాపూర్,అక్టోబర్24(సూర్యరేఖ)** పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రజలకు మెరుగైన డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడంతో పాటు, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా కల్వర్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిశెల సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ సెంటర్‌లో నూతనంగా చేపడుతున్న కల్వర్టు,డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించిన చైర్‌పర్సన్ మాట్లాడుతూ...నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు ఎక్కువకాలం ఇబ్బందులు కలగకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధి కోసం చేపడుతున్న పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. రహదారిపై ప్రయాణించే వాహనదారులు దారి మళ్లింపు సూచనలను గమనించి, ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ... కల్వర్టు, డ్రైనేజీ పనులను పరిశీలించి తగిన సూచనలు చేసిన చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి, డీఈ సాయి,ఏఈ అశ్రుత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని ప్రతి దుకాణానికి డ్రైనేజీ లైన్ సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.కల్వర్టు,డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.మరో రెండు, మూడు రోజులపాటు ప్రజలకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉన్నందున,అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామిడి కుమార్,యువజన నాయకుడు రామిడి లక్ష్మీకాంత్,నస్పురి శివకుమార్,స్థానిక దుకాణ యజమానులు,తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన





వృథాగా వెళ్తున్న నీటిని పరిశీలించిన ప్రజాప్రతినిధులు..

ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి..

**ఉప్పల్,అక్టోబర్24(సూర్యరేఖ)** మేడిగడ్డ బ్యారేజీ వద్ద నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, వృథాగా వెళ్తున్న నీటి ప్రవాహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,తో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,కృష్ణారావు,మర్రి రాజశేఖర్ రెడ్డి,వివేకానంద గౌడ్,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం,వృథాగా వెళ్తున్న నీటి పరిస్థితులను వారు నిశితంగా పరిశీలించారు.ప్రజాధనంతో నిర్మించిన భారీ సాగునీటి ప్రాజెక్టుల పరిరక్షణ,నిర్వహణ,నీటి వనరుల సమర్థ వినియోగంపై సమీక్షించాల్సిన అవసరాన్ని ఈ పర్యటన ప్రధానంగా చర్చకు తెచ్చింది.

**రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి..**

తెలంగాణలో వ్యవసాయం,తాగునీటి సరఫరా, రైతుల జీవనోపాధికి సాగునీటి ప్రాజెక్టులు కీలకంగా నిలుస్తున్నాయి.కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులు ఆశించిన ప్రయోజనాలను అందించాలంటే వాటి భద్రత,నిర్మాణ నాణ్యత, నిర్వహణ,నీటి నిల్వ సామర్థ్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరం..అందుబాటులో ఉన్న నీటి వనరులు వృథా కాకుండా ప్రజలకు,రైతులకు ఉపయోగపడేలా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రాధాన్యత సంతరించుకుంది.సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో తలెత్తే సమస్యలను గుర్తించి, సాంకేతిక నిపుణులతో సమగ్రంగా పరిశీలన జరిపించి,అవసరమైన చర్యలు చేపట్టడం కీలకమని పర్యటన నేపథ్యంలో స్పష్టమవుతోంది.ప్రాజెక్టుల ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి పెరిగి,గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి వీలుంటుంది. ప్రాజెక్టులపై నిరంతర పర్యవేక్షణ అవసరం ప్రజాధనంతో నిర్మించిన భారీ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా వాటి ప్రస్తుత పరిస్థితి, భద్రత, నిర్వహణ,నీటి వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

## గట్టేపల్లి హనుమాన్ ఆలయానికి బోర్‌వెల్ ఏర్పాటు..

ఎంపీ వంశీకృష్ణ నిధుల నుండి రూ.2లక్షలు మంజూరు..



**సుల్తానాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నిధుల నుంచి మంజూరైన రూ. 2లక్షల వ్యయంతో సుల్తానాబాద్ మండలంలోని గట్టేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హనుమాన్ దేవాలయానికి ఏర్పాటు చేసిన బోర్‌వెల్ మోటార్‌ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులకు,దేవాలయ అవసరాలకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ బోర్‌వెల్ మోటార్‌ను ఏర్పాటు చేశారు.గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి నీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపీ నిధుల నుంచి రూ. 2లక్షలు మంజూరు కావడంతో బోర్‌వెల్ మోటార్‌ను ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు.దీంతో ఆలయ అవసరాలకు నీటి సదుపాయం అందుబాటులోకి వచ్చింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్,గట్టేపల్లి గ్రామసర్పంచ్ గుండేటి దేవేందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మూల సత్యం, మత్స్యపారిశ్రామిక సంఘం గ్రామ అధ్యక్షుడు ఐలవేణి వీరస్వామి,ఈర్ల రమేష్,పాలకవర్గ సభ్యులు,హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.హనుమాన్ దేవాలయానికి బోర్‌వెల్ మోటార్ మంజూరు చేసిన గడ్డం వంశీకృష్ణకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జనగణనలో బీసీ కాలమ్ చేర్చాలి..

మూడు డిక్లరేషన్ల అమలుకు బీఎల్ఎఫ్ డిమాండ్

నవంబర్1న మంచిర్యాలలో రౌండ్ టేబుల్ సమావేశం..



**బెల్లంపల్లి,అక్టోబర్24(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణనలో బీసీల కోసం ప్రత్యేక కాలమ్‌ను చేర్చాలని,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మూడు డిక్లరేషన్లను అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం నవంబర్1న మంచిర్యాల జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.బెల్లంపల్లిలోని ఎంసీపీఐయూ పార్టీ కార్యాలయంలో శనివారం పసులేటి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సంకె రవి,నాయకుడు సబ్బని రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...జనగణనలో బీసీ కాలమ్ లేకపోతే బీసీల జనాభా,ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరణలో ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. బీసీలకు సంబంధించిన గణాంకాల సేకరణకు ప్రత్యేక కాలమ్ అవసరమని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్లను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో జాప్యం జరుగుతోందని విమర్శించారు.బీసీ కాలమ్ ఏర్పాటు, డిక్లరేషన్ల అమలు అంశాలపై ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సామాజిక సంస్థల ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు,మేధావులు సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కన్నూరి సమ్మయ్య,తోగరి రాహులు,జెంజర్ల శేఖర్,శంభోజి రాజేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారిపై దుర్భాషలు, మున్సిపల్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన..



**బెల్లంపల్లి,అక్టోబర్ 24(సూర్యరేఖ)** బెల్లంపల్లి విధి నిర్వహణలో ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారిపై మాజీ కౌన్సిలర్ తాండ రామకృష్ణ అనుచితంగా వ్యవహరిస్తూ దుర్భాషలాడిన ఘటనను నిరసిస్తూ బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈనెల 23న రోడ్డు వెడల్పునకు సంబంధించిన ఆర్‌టీపీ సర్టిఫికెట్ కోసం తాండ రామకృష్ణ టౌన్ ప్లానింగ్ విభాగానికి వచ్చినట్లు సిబ్బంది తెలిపారు.సంబంధిత సమాచారాన్ని సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద అధికారికంగా దరఖాస్తు చేసుకుంటే నిబంధనల ప్రకారం అందిస్తామని టౌన్ ప్లానింగ్ అధికారి వివరించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన అసహనంతో అధికారితో అనుచితంగా మాట్లాడుతూ దుర్భాషలాడినట్లు సిబ్బంది ఆరోపించారు .ప్రభుత్వ ఉద్యోగులు నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తున్నప్పుడు వారితో గౌరవప్రదంగా వ్యవహరించాలని సిబ్బంది పేర్కొన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.టౌన్ ప్లానింగ్ అధికారికి సంఘీభావం తెలుపుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు అందించే మున్సిపల్ సేవలకు అంతరాయం కలగకుండా విధులు కొనసాగిస్తామని సిబ్బంది వెల్లడించారు.

## సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీఎన్‌టీయూసీ పోటీ..



**బెల్లంపల్లి,అక్టోబర్24(సూర్యరేఖ)** రాబోయే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టీఎన్‌టీయూసీ) తరఫున పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, జోత్స్న మేడం, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.కె. బోస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ,కొత్త గనుల ఏర్పాటు,యువతకు ఉపాధి అవకాశాలు,సొంతింటి పథకం,12వ వేతన ఒప్పందం పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చించారు.కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రతే లక్ష్యంగా త్వరలో కార్మిక బాట కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎస్సీఎల్‌యూ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్,ఏబీఎన్ మోహన్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ, ఎస్సీఎల్‌యూ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజర్ కొండి శ్రీనివాస్,పెద్దపల్లి పార్లమెంట్ ప్రచార కార్యదర్శి గజ్జె దుర్గయ్య,టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు మధునయ్య, దండే సాయికుమార్ పాల్గొన్నారు.

# హెచ్ఎంటీనగర్ పార్కులో అధునాతన పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి నిధులు మంజూరు..

**వాకర్స్,భక్తులు,స్థానిక వ్యాపారస్తులకు మెరుగైన సౌకర్యాలు..**

**పార్కు లోపల అనువైన ప్రదేశంలో నిర్మాణానికి కాలనీ ప్రతినిధుల ఏకగ్రీవ అంగీకారం..**



**నాచారం,అక్టోబర్24(సూర్యరేఖ)** హెచ్ఎంటీనగర్ పార్కుకు వాకింగ్ కోసం వచ్చే ప్రజలు,సమీపంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి విచ్చేసే భక్తులు,హెచ్ఎంటీనగర్ ప్రాంతంలోని వ్యాపారస్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది.హెచ్ఎంటీనగర్ పార్కులో అధునాతన పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.ఈ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. పార్కులో అనువైన స్థలంపై చర్చ పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి సంబంధించి అధికారులు తొలుత పార్కు ముందు ఉన్న స్థలాన్ని పరిశీలించారు.అయితే పార్కు ముందు భాగంలో కాకుండా,పార్కు లోపల అనువైన ప్రదేశంలో టాయిలెట్‌ను ఏర్పాటు చేయాలని కాలనీ ప్రతినిధులు సూచించారు.ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటంతో పాటు పార్కు పరిసరాల నిర్వహణకు అనుకూలంగా ఉండేలా తగిన స్థలాన్ని ఎంపిక చేయాలని అభిప్రాయపడ్డారు.ఈ ప్రతిపాదనకు కాలనీ ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,డీఈ సాయిపృథ్వి, ఏఈ సూరజ్,వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్, హెచ్ఎంటీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ్ కోటేశ్వరరావు,ఉపాధ్యక్షులు యాదగిరి రెడ్డి,బాల్‌రెడ్డి,కిరణ్,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు మరింత సౌకర్యం..**

పార్కుకు ప్రతిరోజూ వచ్చే వాకర్స్,ఆలయానికి విచ్చేసే భక్తులు,స్థానిక వ్యాపారస్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధునాతన పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నిర్మాణ పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో ప్రజా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి.

# మరిపెడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చోరీ..

**విద్యుత్ పరికరాలు,పాఠశాల సామగ్రి ధ్వంసం..**

**రూ.20వేల విలువైన వస్తువులు అపహరణ..**

**పోలీసులకు ప్రధానోపాధ్యాయుడి ఫిర్యాదు..**



**మరిపెడ,అక్టోబర్24(సూర్యరేఖ)**దమహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోరీ ఘటన చోటుచేసుకుంది.పాఠశాలలోని విద్యుత్ పరికరాలు,ఇతర సామగ్రిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించడంతో పాటు పలు వస్తువులను ధ్వంసం చేశారు.ఈ ఘటనలో సుమారు రూ.20వేల విలువైన సామగ్రి నష్టం వాటిల్లినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ.అనంతరావు శనివారం తెలిపారు.అక్టోబర్ 23న పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన సమయంలో విద్యుత్ స్విచ్ బోర్డులు,వైర్లు,ట్యూబ్‌లైట్లు,ఫ్యాన్లు కనిపించలేదని గుర్తించినట్లు తెలిపారు.అలాగే గ్రీన్ బోర్డులు, తలుపులు,బోరు మోటారు,నీటి పైపులైన్‌కు సంబంధించిన సామగ్రి ధ్వంసమైనట్లు హెచ్ఎం పేర్కొన్నారు.పాఠశాల ఆస్తులకు నష్టం కలిగించడంతో పాటు విలువైన వస్తువులను అపహరించారని ఆయన తెలిపారు.పాఠశాల ప్రాంగణంలోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి ఈ చోరీకి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.ఘటనకు బాధ్యులైన వ్యక్తుల వివరాలు తెలియరాలేదని పేర్కొన్నారు.ఈ ఘటనపై మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు వెల్లడించారు.చోరీ ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులను గుర్తించాలని, అపహరణకు గురైన సామగ్రిని స్వాధీనం చేసుకోవాలని,నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు ఆయన తెలిపారు.పాఠశాల ఆస్తుల ధ్వంసంతో నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడటమే కాకుండా విద్యార్థుల బోధనాభ్యసన కార్యకలాపాలకు ఆటంకం కలిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

# దుర్వాసనతో కూడిన తాగునీటితో ప్రజల అవస్థలు..

**20రోజులుగా మురుగునీరు కలుస్తోందని స్థానికుల ఆవేదన..**

**సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జలమండలి అధికారులు..**

**ప్రజా సమస్యపై స్పందించిన నీరుడు పవన్ సాయి**



**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ):** స్థానిక ప్రాంతంలో గత 20రోజులుగా దుర్వాసనతో కూడిన తాగునీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తాగునీటిలో మురుగునీరు కలుస్తోందని, దీంతో నీటిని వినియోగించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్య కారణంగా తాగునీటి విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ నీరుడు పవన్ సాయి దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తెలుసుకున్న నీరుడు పవన్ సాయి వెంటనే స్పందించి సంబంధిత హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు(జలమండలి) అధికారులకు సమాచారం అందించారు.గత 20 రోజులుగా కొనసాగుతున్న సమస్యను వివరించి,తాగునీటిలో మురుగునీరు కలుస్తున్నట్లు స్థానికులు చెబుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దీంతో జలమండలి మేనేజర్ నరేష్,వర్క్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ నీరుడు పవన్ సాయితో కలిసి సమస్య ఉన్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.స్థానికులు తెలిపిన వివరాలను తెలుసుకుని,తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించారు.తాగునీటి పైపులైన్లు,మురుగునీటి వ్యవస్థకు సంబంధించిన సమస్యలను గుర్తించి,వాటిని పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలి..**

తాగునీరు ప్రతి కుటుంబానికి అత్యవసరమని, అలాంటి నీటిలో దుర్వాసన రావడం,మురుగునీరు కలుస్తున్నట్లు ఫిర్యాదులు రావడం ఆందోళనకరమని నీరుడు పవన్ సాయి పేర్కొన్నారు.ప్రజలు తాగునీటిని వినియోగించే సమయంలో ఇబ్బందులు పడకుండా సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు.నీటి సరఫరాలో లోపాలు ఉంటే వాటిని గుర్తించి సరిచేయాలని,ప్రజలకు స్వచ్ఛమైన,సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సమస్యను కేవలం పరిశీలనకే పరిమితం చేయకుండా,క్షేత్రస్థాయిలో తగిన చర్యలు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం,వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని నీరుడు పవన్ సాయి తెలిపారు.ప్రజలకు తాగునీరు,పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు ఎదురైనప్పుడు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.గత 20 రోజులుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు త్వరగా ఉపశమనం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మరోసారి కోరారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉంటూ నిరంతరం కృషి చేస్తానని నీరుడు పవన్ సాయి స్పష్టం చేశారు.

## ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి..

**బిఆర్ఎస్ సనత్ నగర్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి**



**అమీర్ పేట,అక్టోబరు24(సూర్యరేఖ)** గ్రాడ్యుయేట్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ బాల్ రెడ్డి పిలుపునిచ్చారు.సనత్ నగర్ లోధా అపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుమారు వందకు పైగా గ్రాడ్యుయేట్ ఎన్నికల పత్రాలను స్వీకరించి,వాటిలో 60పత్రాలను పూర్తి చేసినట్లు తెలిపారని,మిగిలిన 40పత్రాలను ఆదివారం అందజేస్తామని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా కోలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ... నాయకులు,కార్యకర్తలు తమ తమ ప్రాంతాల్లోని అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు .గ్రాడ్యుయేట్లు ఎవరూ తమ ఓటు హక్కును వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లోధా కమిటీ ప్రెసిడెంట్ ఎం.వి.శర్మ, వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, సెక్రటరీ శ్రీధర్ రెడ్డి,డాక్టర్ సుబ్బారావు,గోపికృష్ణ,ధనుంజయ్,రాజశేఖర్, బంగారు రాజు,కోర్ర శ్రీనివాస్,పి.ఎస్.ఎం.మూర్తిలతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్జా ఖలీల్ బెగ్,మీర్జా జమీర్ బెగ్,అబ్రార్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## థాంగ్-టా విజేతలకు జిల్లా కలెక్టర్ అభినందన..

**జాతీయ స్థాయికి సనా తబసూమ్,మనోజ్ కార్తి ఎంపిక**



**సుల్తానాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** రాష్ట్రస్థాయి థాంగ్-టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సనా తబసూమ్, మనోజ్ కార్తిని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి థాంగ్-టా పోటీల్లో అండర్-17బాలుర విభాగంలో మనోజ్ కార్తి(-48 కిలోలు)బంగారు పతకం సాధించాడు.సంప్రిత్ (-52 కిలోలు),అద్వైత్ (-56 కిలోలు),సాత్విక్ (-75 కిలోలు)రజత పతకాలు గెలుచుకున్నారు.అండర్-17బాలికల విభాగంలో కృషిక (-75 కిలోలు)రజతం, శ్రీవర్షిణి (-48 కిలోలు) కాంస్య పతకం సాధించారు. అండర్-14బాలికల విభాగంలో సనా తబసూమ్ (-41కిలోలు)బంగారు పతకం కైవసం చేసుకుంది.విద్యార్థుల విజయాలపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి లోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారిపై కుల్సుంపూరా ట్రాఫిక్ పి.ఎస్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు..



**నాంపల్లి,హైద్రాబాద్ ,అక్టోబర్24(సూర్యరేఖ)** ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు గోల్కొండ జోన్ ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి పర్యవేక్షణలో 24న కుల్సుంపూరా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేతిబౌలి జంక్షన్ వద్ద వాహనాలు నడుపుతూ సెల్ఫోన్ మాట్లాడే వారిపై ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్)నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సందర్భంగా ఈ తనిఖీల్లో భాగంగా వాహనాలు నడుపుతూ సెల్ఫోన్ ఉపయోగిస్తున్న 40 మంది వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.అనంతరం వారికి రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు.డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడటం వల్ల దృష్టి మరలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ప్రయాణికుల,తోటి వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని వాహనదారులకు పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రత్యేక తనిఖీలో కుల్సుంపూరా ట్రాఫిక్ పి.ఎస్ ఇన్స్పెక్టర్ కె.రాజేంద్రప్రసాద్ తో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి..

**అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలి..**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ సుభాష్ రెడ్డి పిలుపు**



**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)** మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల సీనియర్ నాయకుడు కొలన్ సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు.మాజీ మంత్రి,ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సూచనల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. శుక్రవారం హైదర్ గూడలోని తన క్యాంపు కార్యాలయంలో కొలన్ సుభాష్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు పురోగతి,అర్హులైన ఓటర్ల గుర్తింపు,దరఖాస్తుకు అవసరమైన పత్రాలు,నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించే అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో అర్హులైన పట్టభద్రులను గుర్తించి,వారికి ఓటరు నమోదుపై పూర్తి సమాచారం అందించాలని సుభాష్ రెడ్డి నాయకులకు సూచించారు.పట్టభద్రుల ఓటరు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరచాలని,అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గడువులోగా దరఖాస్తు చేసుకునేలా చూడాలని కోరారు.

**తాగునీటి సమస్యలు,ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష..**

ఓటరు నమోదు ప్రక్రియతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు,ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అంశాలపైనా సమావేశంలో సమీక్ష నిర్వహించారు.ప్రజలకు సంబంధించిన సమస్యలను నాయకులు ఎప్పటికప్పుడు గుర్తించి,వాటి పరిష్కారానికి కృషి చేయాలని సుభాష్ రెడ్డి సూచించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో రమేష్ ముదిరాజ్,శీలం తిరుపతిరెడ్డి,జాలిగం చిత్తారి,పోయిల జీవన్ దాస్,హైదర్ గూడ అధ్యక్షుడు నరేందర్ రావు (చిన్న),అత్తాపూర్ అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డి,మైలార్‌దేవ్‌పల్లి అధ్యక్షుడు గుమ్మడి కుమార్,ఎడ్లకాడి సూర్యం,సదాల వెంకట్ రెడ్డి,రాము యాదవ్,బంగి శ్రీనివాస్,ముకేశ్,లక్ష్మణ్,రాజేష్ యాదవ్,పచ్చ శ్రీనివాస్,అజయ్, నారాయణస్వామి,శ్రీవర్ధన్ రెడ్డి,కృష్ణారావు ,వాసుతో పాటు వివిధ డివిజన్లకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# అధికారుల నిర్లక్ష్యం ఎప్పటివరకు.

**మధుబన్ కాలనీ మధురానగర్ రోడ్డు పక్కన చెత్త కుప్పలు తొలగించాలి..**

**మధురానగర్ కాలనీల్లో గుంతల రోడ్లు,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి..**

**టీడీపీ సీనియర్ నాయకుడు యు.విజయ్ కుమార్ డిమాండ్**



**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)** మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ మధురానగర్ కాలనీల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు,గుంతల రోడ్లు,డ్రైనేజీ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని టీడీపీ సీనియర్ నాయకుడు యు.విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.మధురానగర్ కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన తెలుసుకున్నారు.కాలనీల్లో ఎక్కడ చూసినా గుంతలతో కూడిన రోడ్లు,సరిగా నిర్వహణ లేని డ్రైనేజీలు,పేరుకుపోయిన చెత్త కుప్పలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా మధుబన్ కాలనీ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త సేకరణ పాయింట్ కారణంగా స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోందని,దోమల బెడద పెరుగుతోందని పేర్కొన్నారు.దీంతో చిన్నపిల్లలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రోడ్లపై,ప్రజలు నిత్యం తిరిగే ప్రాంతాల్లో చెత్త కుప్పలు పేరుకుపోకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**చెత్త పాయింట్లను మార్చి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి..**

మధుబన్ కాలనీ రోడ్డు సమీపంలోని చెత్త సేకరణ పాయింట్‌ను వెంటనే తొలగించాలని లేదా ప్రజలకు ఇబ్బందులు కలగని మరో ప్రాంతానికి మార్చాలని విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.చెత్తను ప్రతిరోజూ సకాలంలో తొలగించేలా చర్యలు చేపట్టాలని, కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని సూచించారు.డ్రైనేజీ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే గుంతలతో ప్రమాదకరంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

**ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి..**

ప్రజలు పదేపదే సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని విజయ్ కుమార్ ప్రశ్నించారు.ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి సంబంధిత అధికారులు కాలనీల్లో పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాలని కోరారు.చెత్త తొలగింపు,డ్రైనేజీ మరమ్మతులు,రోడ్ల అభివృద్ధి పనులను వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌ను చెత్త రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పి.వెంకటేష్, నాగరాజ్,కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్ హాట్ పోలీసుల అదుపులో పాత రౌడీషీటర్..1కత్తి,1బైక్ స్వాధీనం..

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** విశ్వసనీయ సమాచారం మేరకు మంగళ్ హాట్ పోలీసులు పరారీలో ఉన్న రౌడీషీటర్ అబేద్ బిన్ ఖలీద్ అబేద్ లల్లా 36ను అదుపులోకి తీసుకున్నారు.గోల్కొండ జోన్ డిసిపి జె.రాఘవేందర్ రెడ్డి ఆదేశానుసారం కూల్సుంపుర పోలీస్ డివిజన్ ఎసిపి వి.తిరుపతి ఆధ్వర్యంలో మంగళహాట్ ఎస్హెచ్ఓ ఎస్.రాఘవేంద్ర,డిఐ పి.మహేందర్లు ఏర్పాటు చేసిన సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తూ...రౌడీషీటర్ అబేద్ బిన్ లాలా,మంగళ్హాట్ పరిధిలోని ఆర్.కె. పేటలో పుట్టి పెరిగాడు.చెడు అలవాట్ల కారణంగా అతను7వ తరగతితో చదువు మానేశాడు.చెడు స్నేహాల కారణంగా అతను 2005 నుండి నేర కేసులలో పాల్గొంటూ ఉండేవాడు. 2005 నుండి ఇప్పటి వరకు అతను ట్రై కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో (35)కంటే ఎక్కువ కేసులలో పాల్గొని జైలుకు వెళ్ళాడు.దీనిపై 2008 సంవత్సరంలో హైదరాబాద్లోని మంగళ్హాట్ పోలీస్ స్టేషన్లో ఒక రౌడీషీట్ నమోదు చేయబడింది.దానిని మంగళ్హాట్ పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తూ అతనిపై నిఘా ఉంచారు.ప్రస్తుతం,



అతను తన చిరునామాను తరచుగా తాత్కాలికంగా మార్చడం వల్ల,ఈ రౌడీషీట్ను మీర్పేట్ పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్నారు.అతని నేర కార్యకలాపాలను ధృవీకరించిన మీదట, అతనిపై పి.డి.చట్టం కింద3 సార్లు కేసులు నమోదు చేయబడ్డాయి.వాటిలో2 సార్లు మంగళ్హాట్ పోలీస్ స్టేషన్ నుండి మరియు1 సారి షాహినాయత్గంజ్ పోలీస్ స్టేషన్ నుండి నమోదు చేయబడ్డాయి.2026వ సంవత్సరంలో, అతను ఆయుధాల చట్టం కేసులో ప్రమేయం కలిగి ఉన్నాడని,ఈ నేరం చేసినప్పటి నుండి పరారీలో ఉన్నాడన్నారు.అతని నేర చరిత్రను ధృవీకరించగా అతను హైదరాబాద్లోని ఆసిఫ్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులో కూడా పరారీలో ఉన్నట్లు తెలిసింది.అతనిపై మంగళ్ హాట్ ,ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు కేసుల్లో అతడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి పదునైన కత్తి,రిజిస్ట్రేషన్ నంబర్ లేని తెలుపు రంగు బజాజ్ పల్సర్ ఎన్ఎస్200బైక్ను స్వాధీనం చేసుకున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోండి..

**అర్హులైన పట్టభద్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి..**

**బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ విజ్ఞప్తి**



**రాజేంద్రనగర్,అక్టోబర్24 (సూర్యరేఖ)** రంగారెడ్డి--హైదరాబాద్--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అర్హులు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమైనదని,అర్హత ఉన్నప్పటికీ నమోదు చేసుకోకపోతే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం కోల్పోయే పరిస్థితి ఉంటుందని తెలిపారు.అందువల్ల పట్టభద్రులు నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన పత్రాలతో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.ఓటరు నమోదుకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఎదురైతే 9948312244 నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని పసుపుల సందీప్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## పోటీ పరీక్షల్లో సత్తా చాటిన మదర్సా విద్యార్థినులు..

**ప్రతిభావంతులకు బహుమతుల ప్రదానం..**

**చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..**

**ముఖ్యఅతిథుల పిలుపు..**



**మరిపెడ,అక్టోబర్24(సూర్యరేఖ)**పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థినులను ప్రోత్సహించడం అభినందనీయమని, విద్యార్థినులు చదువులో మరింత రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యఅతిథులు అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు,సీతారాంపురం సమీపంలో ఉన్న బాలికల మదర్సా-ఏ-ఇస్లామియా రౌజతుల్ బనాత్‌లో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు శనివారం మదర్సా కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.మదర్సా ప్రిన్సిపాల్ మౌలానా సాదిక్ హుస్సామి,వైస్ ప్రిన్సిపాల్ హాఫీజ్ సాజిద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సయ్యద్ సర్వర్,కాంట్రాక్టర్ షేక్ అఫ్జల్,హాజీ షబ్బీర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కమిటీ సభ్యుల చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ... విద్యార్థినులు ఇదే స్ఫూర్తితో చదువులో ముందుకు సాగాలని సూచించారు.రానున్న పరీక్షల్లోనూ మంచి మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు.క్రమశిక్షణ,పట్టుదలతో విద్యనభ్యసిస్తూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థినుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హాజీ మహబూబ్ సాబ్,యాకూబ్ పాషా,హమీద్,మన్సూర్ అలీ,ముక్తార్,వాజిద్, హాఫిజ్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గగన్ పహాడలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్,అక్టోబర్24 (సూర్యరేఖ)** గగన్‌పహాడ్ సబ్-స్టేషన్‌కు చెందిన కింది ఫీడర్లపై విద్యుత్ సరఫరా ఆదివారం నిలిపివేయబడుతుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హర్షవర్ధన్ తెలిపారు.సెక్షన్ పరిధిలో ఉదయం11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00గంటల వరకు ఆర్ ఇసి ఫీడర్,గోల్డ్ డ్రాప్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్ఇసి,బుద్వేల్ రైల్వే స్టేషన్,పరివార్ ధాబా,ప్రెస్టీజ్,డైమండ్ కాంటా,సాయికాలనీ, వెంకటేశ్వరకాలనీ,వీకర్ సెక్షన్ కాలనీ,బాసిరెడ్డి కాలనీ,ఉదయం 11:00గంటల నుండి ఉదయం 11:30గంటల వరకు మెట్రో మాల్ ఫీడర్,మెట్రో మాల్,గగన్‌పహాడ్ గ్రామం,ఎస్.సి. కాలనీ,కయ్యూమ్ వెంచర్,కరాచీ బేకరీ,గోశాల ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన కోరారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి..





**కార్మికులకు నాలుగు కేటగిరీల ప్రకారం వేతనాలు అమలు చేయాలి..**

**మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)**ఎగ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మద్దిలేటి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పారిశుద్ధ్యం,ఎంటమాలజీ, హౌస్ కీపింగ్,ఇంజనీరింగ్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల సేవలను గుర్తించి వారందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు నాలుగు కేటగిరీలుగా విభజించి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు నెలకు రూ.26వేలు,సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.30వేలు,స్కిల్డ్ కార్మికులకు రూ.36వేలు,హైస్కిల్డ్ కార్మికులకు రూ.42వేల వేతనం చెల్లించాలని పేర్కొన్నారు.కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని అన్నారు.

**పండుగ,క్యాజువల్ సెలవులు అమలు చేయాలి..**

మున్సిపల్ కార్మికులకు ఎనిమిది పండుగ సెలవులు,15క్యాజువల్ సెలవులు అమలు చేస్తామని గతంలో అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ జోనల్ స్థాయిలో వాటిని అమలు చేయడం లేదని జైపాల్ రెడ్డి తెలిపారు.స్పెషల్ కమిషనర్ జారీ చేసిన సర్క్యులర్ నంబర్ 1906/హెచ్ఓ/దీ1/+ఎవీజ/2026-216,తేదీ 19-06-2026 ప్రకారం కార్మికులకు జాతీయ పండుగ సెలవులు,క్యాజువల్ సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు.అధికారులు ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

**మరణించిన కార్మికుల కుటుంబాలకు బీమా కల్పించాలి..**

విధి నిర్వహణలో మరణించే మున్సిపల్ కార్మికులకు రూ.కోటి బీమా సౌకర్యం కల్పించాలని,

అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల బీమా అందించాలని డిమాండ్ చేశారు.మరణించిన కార్మికుల కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల కింద రూ.30 వేలు చెల్లించాలని,60ఏళ్ల వయోపరిమితి పూర్తిచేసుకున్న కార్మికులకు రూ.10లక్షల పదవీ విరమణ ప్రయోజనం కల్పించాలని కోరారు.కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పెరుగుతున్న బస్తీలకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలి..**

జోనల్,సర్కిల్ పరిధుల్లో బస్తీలు విస్తరిస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు సరిపడా కార్మికులను కొత్తగా నియమించాలని జైపాల్ రెడ్డి కోరారు.కార్మికులపై పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించేందుకు అవసరమైన సిబ్బందిని పెంచాలని తెలిపారు.ధర్నా అనంతరం జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఐఏఎస్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు.తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని,రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న అంశాలను రాతపూర్వకంగా ప్రభుత్వానికి పంపిస్తానని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కుమార్, హరిబాబు,జంగయ్య,అంశమ్మ, పద్మ,మంగ, లక్ష్మమ్మ,వెంకటమ్మ,కమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీ చానళ్ళకు అక్రెడిటేషన్లు లేవు,జర్నలిస్టుల ఇళ్ళస్థలాలు,ఇతర సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం..

**తేల్చి చెప్పిన మంత్రి పొంగులేటి**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** రాష్ట్రం కేబుల్ టీవీల స్థానంలో నడుస్తున్న ఇంటర్నెట్ ప్రోటోకాల్ టెలివిజన్(ఐపీ)ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వడం కుదరదని రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తేల్చి చెప్పారు.ఇప్పటికే 26వేల అక్రెడిటేషన్ కార్డులిచ్చామని,గతంలో కంటే నాలుగు వేల కార్డులు ఎక్కువే ఇచ్చామని,గతంలో లేని ఐపీ చానళ్ళకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులివ్వలేమని ఆయన స్పష్టం చేశారు.శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నేతృత్వంలో కేబుల్ చానల్స్ ప్రతినిధులు,పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటిని కలిసి కేబుల్ ఐపీ చానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు, జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు,ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,త్వరలోనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించి,సొంతంటి కలను సాకారం చేస్తామని మంత్రి అన్నారు. జర్నలిస్టులకు గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పునరావృతం కాకుండా,చట్టపరమైన చిక్కులు లేని విధంగా ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ఇళ్ళస్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు.ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని మరోసారి కాంగ్రెస్ పాలనలోనే ఇస్తామని స్పష్టం చేశారు.ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల పంపిణీ కూడా పారదర్శకంగా



కొనసాగుతుందని,గత ప్రభుత్వం కేవలం 21వేల అక్రెడిటేషన్లు ఇస్తే...తమ ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 26వేల అక్రెడిటేషన్లు ఇచ్చిందని చెప్పారు.అక్రెడిటేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని,అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు ఇస్తామని మంత్రి అన్నారు.అంతకుముందు ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ...రాష్ట్రంలో కొన్నేళ్ళుగా కేబుల్ నెట్వర్క్ ద్వారా నడిచిన అనేక న్యూస్ చానళ్ళు ప్రస్తుతం మారిన టెక్నాలజీకి అనుగుణంగా ఐపి ద్వారా నడుస్తున్నాయని,దీనిని దృష్టిలో పెట్టుకొని ఐపీ టీవీ న్యూస్ ఛానళ్ళకు కూడా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ఎంతోమంది జర్నలిస్టులు ఇళ్ళస్థలాల కోసం ఎన్నో ఏళుళ్గా ఎదిరిచూస్తున్నారని,ప్రభుత్వం వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకూ హెల్త్ కార్డులు జారీ చేయాలని,అరవై ఏళ్ళ వయసు పైబడి సీనియర్ పాత్రికేయులకు పెన్షన్ స్కీం అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్,రవికుమార్,కేబుల్ చానెల్ అసోసియేషన్ ప్రతినిధులుసుభాష్,భరత్,శ్రీరాములు,షఫియుద్దీన్,ప్రతాప్, రాచర్ల గోపి, సుధాకర్,విజ్ఞేష్ గౌడ్ తదిరులున్నారు.

## తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం కదిలిన జిల్లా పోలీసుశాఖ..

**కామారెడ్డి,అక్టోబర్24(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారిగా 435యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకుగాను కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకి తల సేమియా సికిల్ సెల్ పురస్కారాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు ఎండి జమీల్ అమ్మద్,లు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...2007నుండి రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని,ఇప్పటివరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎప్పుడూ కూడా 435 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరగలేదని,ఈ రోజు చరిత్రలో కనివిని ఎరుగని విధంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సహకారం



మరియు జిల్లా పోలీసుశాఖ యంత్రాంగం సహకారంతో తల సేమియా బాధిత చిన్నారుల కోసం,ప్రభుత్వ వైద్యశాలలో పేషంట్ల కోసం రక్తాన్ని సేకరించడం వారి కుటుంబాలకు ఎంతగానో తోడ్పడుతుందని,రక్తం దొరకక ఎంతోమంది తలసేమియా చిన్నారులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్మెట్స్ ను అందజేసిన దాతలకు కృతజ్ఞతలను తెలియజేశారు.హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వారి సహకారంతో రక్తదాతలకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని ఈ శిబిరానికి సహకరించిన కామారెడ్డి జిల్లా రక్తదాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మేడికుందలో ఎల్ నినో సంక్షోబాన్ని తట్టుకునే కొరకు వ్యక్తిగత ఇంకుడు గుంతలకు యం.పి.డి.ఓ శ్రీకారం..

**సర్పంచ్ చంద్రకళ**



**ఆందోల్ ప్రతినిధి,అక్టోబర్24 (సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మేడికుంద గ్రామంలో శనివారం మండల అభివృద్ధి అధికారి తరుణ్ సాయి,సర్పంచ్ చంద్రకళ, కార్యదర్శి చరణ్ రాజ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతి కార్యాలయంలో ఇంకుడు గుంతల ప్రాధాన్యత గూర్చి చర్చించారు.తరుణ్ సార్ మాట్లాడుతూ...సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వలనా వాతావరణంలో మార్పు వల్ల సాగు,త్రాగు నీరు దొరకని ముప్పు,ఆందోళన ఏర్పడబోతుందని, కరోనా కంటే కూడా భయంకరమైన సంక్షోభం చూడబోతున్నామని తెలిపారు.దీన్ని అధికమించాలంటే,తట్టుకోవాలంటే వ్యక్తిగత ఇంకుడు గుంతలు,ఫారం పౌండ్స్,సామాజిక సోక్ పిట్స్ నిర్మాణం జరిగి తీరాలి అని నొక్కి చెప్పారు. దీంతో భూగర్భ జలాలు ఎండిపోక మానవాళికి కొంతైనా నీరు అందుతాయని తెలిపారు.ఈ పని అందరి భాగస్వామ్యంతో సాధ్యమౌతుందని,వార్డ్ సభ్యులపై ఎక్కువ బాధ్యత ఉందని,కలసికట్టుగా పనిచేసి మేడికుందను ఆదర్శ గ్రామంగా తీర్చాలని తెలిపారు.యం.పి.డి.ఓ చేతుల మీదుగా ఇంకుడు గుంత ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో రాయికోడ్ డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ కచూర్ రావు,అసిస్టెంట్ సంగమేశ్వర్,టి.ఏ.మాధవరెడ్డి,వార్డు సభ్యులు పోచయ్య, విష్ణు,ప్రభు, పాపయ్య,డీలర్ బెతయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్,బహదూర్పురా నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన డబుల్ బెడ్రూమ్ లబ్దిదారులకు ఇళ్లపట్టాల పంపిణీ..




**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** కార్వాన్,బహదూర్పురా నియోజకవర్గాల పరిధిలలోని అర్హులైన డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులకు కార్వాన్లోని ఎంకే కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వం ఇళ్ల పట్టాల పంపిణీ విజయవంతంగా నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా,కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్,తో పాటు బహదూర్ పూర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ పాల్గొని పంపిణి చేశారు.కార్వాన్ నియోజకవర్గంలోని జియాగూడ ప్రాంతానికి చెందిన 175మంది అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.బహదూర్ పూర నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ ప్రాంతానికి చెందిన 76మంది లబ్ధిదారులకు మంత్రి చేతులమీదుగా పట్టాలు అందజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి గడల శ్రీనివాస్ రావు మద్దతు పలుకుదాం..



**కామారెడ్డి, అక్టోబర్24 (సూర్యరేఖ)** ఖమ్మం, వరంగల్, నల్గొండ జనసేన పార్టీ అభ్యర్థి గాడాల శ్రీనివాసరావును గెలిపించుకుం దామని కామారెడ్డి జనసేన పార్టీ నాయకులు జాజారి దినేష్ కుమార్.అన్నారు .జనసేన పార్టీ శ్రేణులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సమన్వయంతో పనిచేస్తూ శ్రీనివాసరావు గెలుపునకు కృషి చేయాలని అన్నారు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులైన లబ్ధిదారులు అర్హత నిబంధనలకు అనుగుణంగా పట్టభద్రుల ఓటరు నమోదును పూర్తి చేసుకునేలా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని సూచించారు.నవంబర్ ఆరవ తేదీన చివరి గడువు ఉన్నందున తక్షణమే ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఓటరు నమోదు ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సహాయం అవసరమైన వారు తనను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఎన్హెచ్ఎం ఉద్యోగాల్లో అక్రమాలు,నోటిఫికేషన్ లేకుండానే పోస్టుల భర్తీ.

కుటుంబ సంక్షేమశాఖ ఉన్నతాధికారులకు నల్లగొండ జిల్లా అభ్యర్థుల ఫిర్యాదు..




**నాంపల్లి,హైదరాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలోని జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం క్రింద మంజూరైన పోస్టుల భర్తీలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని నల్లగొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు ఆరోపించారు.అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయకుండానే అక్రమంగా పోస్టులను భర్తీ చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చారని పేర్కొంటూ హైదరాబాద్లోని కుటుంబ సంక్షేమశాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నల్లగొండ జిల్లా పరిధిలో 4ల్యాబ్ టెక్నీషియన్, 2ఎస్టీఎల్ఎస్ పోస్టులు మంజూరైనప్పటికీ,అధికారులు ఎలాంటి నోటిఫికేషన్ జారీ చేయలేదని అభ్యర్థులు తెలిపారు.పారదర్శక ప్రక్రియ లేకుండానే కొందరు వ్యక్తులకు రహస్యంగా నియామక పత్రాలు అందజేశారని,వారు ఇప్పటికే విధుల్లో చేరి పనిచేస్తున్నారని వివరించారు.గతంలో ఆగస్టు7న సీఎస్డబ్ల్యూ కమిషనర్కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ నిబంధనలు,ఏ అర్హతల ఆధారంగా వారిని విధుల్లోకి తీసుకున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే ఈ నియామకాలపై సమగ్ర విచారణ జరిపించాలని,ఇప్పటికే జారీ చేసిన నియామక ఉత్తర్వులను సమీక్షించి,అర్హులైన అభ్యర్థులందరికీ సమాన అవకాశం దక్కేలా అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.మెరిట్,రోస్టర్ నిబంధనల ప్రకారం న్యాయబద్ధంగా నియామకాలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగ అభ్యర్థులు ఎండీ ఫజ్లూర్ రెహమాన్,ఎం.ఎ.హాది, మహమ్మద్ ముజీబుద్దీన్,టి. శ్రీనివాస్,బి. సుజిత్,జె.రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమ్మెకు జనసేన పార్టీ మద్దతు..



**నిజామాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్ హెచ్ఎం ఉద్యోగుల కు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు,వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జనసేన పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మీసాల శ్రీనివాసరావు అన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి, 48గంటల్లోగా ఉద్యోగుల డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ఎం ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ వారికి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ప్రజా సమస్యలపై నిరంతరం జనసేన పార్టీ పోరాటం చేస్తుందని మీసాల శ్రీనివాసరావు అన్నారు

## శ్రీఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి 100బ్యాగుల సిమెంట్ విరాళం..

సొంత నిధులతో సిమెంట్ అందజేసిన బీజేపీ సీనియర్ నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్




**మేడ్చల్,అక్టోబర్24(సూర్యరేఖ)** పూడూర్-కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి బీజేపీ సీనియర్ నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్ తన సొంత నిధులతో 100బ్యాగుల సిమెంట్ను విరాళంగా అందజేశారు.శ్రీఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సహాయం చేయాలని కిష్టాపూర్--పూడూర్ డివిజన్ ప్రజలు మేడ్చల్--మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ను కోరారు.ఈ నేపథ్యంలో దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా రామన్నగారి శ్రీనివాస్ గౌడ్ ముందుకొచ్చి, 100బ్యాగుల సిమెంట్ను దేవాలయ నిర్మాణ సభ్యురాలు రాములమ్మకు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...సమాజ అభివృద్ధిలో గుడి,బడి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.దేవాలయాలు ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తాయని,విద్యాసంస్థలు ప్రజల అభ్యున్నతికి దోహదపడతాయని పేర్కొన్నారు. దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,రతన్ రాథోడ్,గోపు నాగరాజు,ఒగ్గు భాస్కర్,అభినవ్ గౌడ్,చారీ,దొడ్ల మోహన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా సంస్థ నిర్లక్ష్యమా..బియ్యం బస్తాలో కోతా.?






50కిలోల బియ్యం పంపిస్తే..బంధువులకు చేరింది 35 కిలోలే.!

రూ.275 చెల్లించినా తప్పని నష్టం.. నవత ట్రాన్స్పోర్ట్పై వెంకటేష్ ఆవేదన

**మందమర్రి,అక్టోబర్24(సూర్యరేఖ)** నమ్మకంతో రవాణా సంస్థకు అప్పగించిన సరుకులు గమ్యస్థానానికి చేరేసరికి తక్కువ పరిమాణంలో కనిపించడంతో బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు.మందమర్రి నుంచి హైదరాబాద్కు పంపించిన బియ్యం బస్తాలో ఏకంగా15 కిలోలు తగ్గిపోవడం చర్చనీయాంశంగా మారింది.రవాణా చార్జీలు చెల్లించి రసీదు పొందినా, సరుకు భద్రంగా చేరకపోవడంపై బాధితుడు వెంకటేష్ సంబంధిత సంస్థ తీరును ప్రశ్నిస్తున్నాడు.మందమర్రికి చెందిన సింగరేణి కార్మికుడు వెంకటేష్ ఈనెల12వ తేదీన హైదరాబాద్లోని దిల్సుఖ్నగర్లో నివసిస్తున్న తన బంధువులకు 50కిలోల బియ్యం బస్తాను నవత ట్రాన్స్పోర్ట్ ద్వారా పంపించాడు.ఇందుకు రూ.275 చెల్లించి రసీదు తీసుకున్నాడు.అయితే బంధువులకు బియ్యం బస్తా చేరిన తర్వాత పరిశీలించగా,అది చిరిగిపోయి ఉండటంతోపాటు తిరిగి కుట్లు వేసిన ఆనవాళ్లు కనిపించాయని బాధితుడు తెలిపాడు. బస్తాలోని బియ్యాన్ని తూకం వేయగా 35 కిలోలు మాత్రమే ఉన్నాయని, మిగిలిన 15 కిలోల బియ్యం ఏమైందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

**బాధ్యత ఎవరిది.?**

రవాణా కోసం ప్రత్యేకంగా చార్జీలు వసూలు చేస్తున్న సంస్థలు సరుకుల భద్రతకు బాధ్యత వహించాల్సి ఉంటుందని వెంకటేష్ పేర్కొన్నాడు.బియ్యం ధరలు పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో 15 కిలోల బియ్యం తగ్గిపోవడం తనకు ఆర్థిక నష్టాన్ని కలిగించిందని తెలిపాడు.బస్తా చిరిగిపోవడం,తిరిగి కుట్లు వేసి ఉండటంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ,రవాణా సమయంలో ఏం జరిగిందో సంస్థ యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని కోరాడు.తనకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయడంతోపాటు,ఈ ఘటనపై తగిన వివరణ ఇవ్వాలని నవత ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాన్ని వెంకటేష్ డిమాండ్ చేస్తున్నాడు.రవాణా సంస్థల ద్వారా సరుకులు పంపించే వినియోగదారులకు ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా సంబంధిత సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఈ ఘటన చర్చకు తెరలేపింది.

# 2027గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు అవసరమైన అన్ని పనులు చేపట్టాలి..

పుష్కరాల ప్రత్యేక అధికారి,డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు

మంథనిలోని ప్రముఖ ఆలయాల సందర్శన..

మంథని పుష్కర ఘాట్ వద్ద ఏర్పాట్ల పురోగతిని పరిశీలించిన పుష్కరాల ప్రత్యేక అధికారి,డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు,జిల్లా కలెక్టర్





**మంథని,అక్టోబర్24(సూర్యరేఖ)** 2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందస్తు ప్రణాళికతో అవసరమైన పనులన్నీ చేపట్టాలని పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.శనివారం మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద పుష్కరాల ఏర్పాట్ల పురోగతిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,తో కలిసి పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పుష్కరాల ప్రత్యేక అధికారి,డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు మాట్లాడుతూ... పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల అభివృద్ధి,భద్రత, పారిశుద్ధ్యం,తాగునీరు,విద్యుత్,రహదారులు, రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీకి అనుగుణంగా స్నానఘట్టాలు, రాకపోకల మార్గాలు,అవసరమైన ఇతర సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని తెలిపారు.చేపట్టాల్సిన పనులను గుర్తించి,వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి,అవసరమైన అనుమతులు పొందుతూ పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథనిలోని గౌతమేశ్వర స్వామి ఆలయం,ఓంకారేశ్వరస్వామి ఆలయం, సురబండేశ్వరస్వామి ఆలయం,మహాలక్ష్మి ఆలయం, లక్ష్మీనారాయణ ఆలయాలను సందర్శించారు. ఆలయాల పరిస్థితి,భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించి,అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,సీఈ దుర్గాప్రసాద్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఆర్డీఓ సురేష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్ , తహసీల్దార్ ఆరిఫో ద్దీన్,ఈఓ రాజ్కుమార్, ప్రజాప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైదోనిగడ్డ తండా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సూపర్వైజర్ సుష్మలత

చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు మరమ్మతు పనులపై సమీక్ష..



**మేడ్చల్,అక్టోబర్24(సూర్యరేఖ)** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సైదోనిగడ్డ తండాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని మేడ్చల్ విద్యాశాఖ సూపర్వైజర్ సుష్మలత,ఎల్లంపేట్ మున్సిపల్ చైర్పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్తో కలిసి శనివారం పరిశీలించారు.అంగన్వాడీ కేంద్ర భవనానికి అవసరమైన మరమ్మతు పనులను చేపట్టే ఉద్దేశంతో వారు కేంద్రాన్ని సందర్శించి,అక్కడి ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవనంలో ఉన్న సమస్యలు,మెరుగుపరచాల్సిన మౌలిక సదుపాయాలపై చర్చించారు.ఈ సందర్భంగా చిన్నారులకు సురక్షితమైన,ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనతో పాటు పౌష్టికాహార సేవలు అందించాల్సిన అవసరాన్ని వారు వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో అవసరమైన మరమ్మతులు చేపట్టి,చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అంగన్వాడీ సిబ్బంది,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమయ్యే నాయకుడు ఎం.డి.ఖాజా పాషా త్వరగా కోలుకోవాలి..

### అనారోగ్యంతో బాధపడుతున్న మైనార్టీ నాయకుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు





**బెల్లంపల్లి,అక్టోబర్24(సూర్యరేఖ)** బెల్లంపల్లి,ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుపోతూ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఎస్ఐఆర్ నియోజకవర్గ ఇంచార్జి,బెల్లంపల్లి పట్టణం 8వ వార్డుకు చెందిన మైనార్టీ నాయకుడు ఎం.డి.ఖాజా పాషా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతిరమేష్,టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరిస్వామి తదితరులు ఖాజాపాషా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయనకు మనోధైర్యాన్ని అందించారు.ప్రజల మధ్య ఉంటూ.. సేవే లక్ష్యంగా ముందుకుఎం.డి.ఖాజాపాషా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తన పరిధిలోని ప్రజలతో నిరంతరం మమేకమవుతూ,ప్రతి ఒక్కరినీ కలుపుకుపోవడంలో చొరవ చూపుతున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.కులమత భేదాలకు తావివ్వకుండా ప్రజల సమస్యలపై స్పందిస్తూ,తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఎమ్మెల్యే సూచనలు,పార్టీ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో సేవలందిస్తున్నారు.అలాంటి ప్రజాసేవకుడు అనారోగ్యానికి గురికావడం బాధాకరమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఖాజాపాషా త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒక నాయకుడు అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆయనను పరామర్శించేందుకు ఇంతమంది నాయకులు స్వచ్ఛందంగా తరలిరావడం ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణకు,నాయకులతో ఉన్న సత్సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తోంది.ప్రజలతో మమేకమై సేవలందించే నాయకులకు సమాజంలో లభించే గౌరవం ప్రత్యేకమైనదని ఈ పరామర్శ కార్యక్రమం చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు మునీర్ పాషా,ఓబీసీ నాయకుడు బండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్త మారబోయిన సందీప్ యాదవ్ ను కొనియాడిన శ్రీషణ్ముఖశర్మ,పెండ్యాల చంద్రశేఖర్



**శేరిలింగంపల్లి,అక్టోబర్24(సూర్యరేఖ)** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ మసీదుబండ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు శ్రీవీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రతి శనివారం, మంగళవారం శ్రీవీరాంజనేయస్వామి దర్శనార్ధమై విచ్చేస్తున్న భారతీయ స్టేట్ బ్యాంకు విశ్రాంత ఉన్నత అధికారిపెండ్యాల చంద్రశేఖర్ శనివారం శ్రీశ్రీశ్రీ స్వయంభు శ్రీవీరాంజనేయస్వామి దేవాలయంలోని శ్రీవీరాంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్బంగా పెండ్యాల చంద్రశేఖర్ మాట్లాడుతూ... కొండాపూర్ మజీద్ బండ గ్రామంలో శ్రీస్వయంభూ శ్రీవీరాంజనేయస్వామి వారి దేవాలయాన్న అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్న ఆలయ ధర్మకర్త శ్రీమారబోయిన సందీప్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ స్వామివారిని దర్శించుకునే అదృష్టాన్ని తెలియజేసినందుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఎల్లవేళలా వారికి ఋణపడి ఉంటామని తెలియజేశారు .వీరాంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలతో మారబోయిన సందీప్ యాదవ్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లుగా తెలియజేశారు.ఇటీవల ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీషణ్ముఖశర్మ సందర్శించి శ్రీవీరాంజనేయస్వామి వారిని దర్శించుకుని వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారని,ఆలయ ప్రాంగణంలో రెండు మఱ్ఱి చెట్లు,జమ్మి చెట్టు వుండడం దేవాలయ విశిష్టతను తెలియజేస్తున్నదని కొనియాడారు.ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు శ్రీవీరాంజనేయస్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయని ఆలయ ధర్మకర్త మారబోయిన సందీప్ యాదవ్ ను కొనియాడారు.

# సాయిబాన్ పేట గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం..




### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వాసరీ మల్లేశం

**అందోల్ ప్రతినిధి,అక్టోబర్24(సూర్యరేఖ)** రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దు..ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని గ్రామ సర్పంచ్ వాసరీ మల్లేశం రైతులకు సూచించారు. సాయిబాన్ పేట గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ వాసరీ మల్లేశం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ...దళాలను ఆశ్రయించి మోసపోవద్దు అంటూ కోరారు.దళారులు తూకంలో మోసం చేసే అవకాశాలు ఉన్నాయి అన్నారు.కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సంప్రదించి తమ ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. అమ్మిన ధాన్యానికి 3రోజుల్లోనే డబ్బులు చెల్లించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.కొనుగోలు నిర్వహణ సైతం రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగుయ్య,బద్రి పోచయ్య,సంజీవులు,జెల్ల సాయిలు,లక్ష్మణ్ గౌడ్,మహిళలు ,రైతులు పాల్గొన్నారు.

## ఎంబీ చర్చి ఆస్తుల పరిరక్షణకు న్యాయపోరాటం చేస్తాం..

### రూ.500కోట్ల విలువైన 57ఎకరాల మిషనరీ ఆస్తులను కాపాడుకుంటాం..

### ఆస్తులను తిరిగి అప్పగించాలని వేలం కొనుగోలుదారులకు విజ్ఞప్తి..

### ఏడు రోజుల్లో స్పందించకపోతే చట్టపరమైన చర్యలు: మెన్నోనైట్ బ్రదరెన్ చర్చి ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ

**హైదరాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** జడ్చర్లలోని కావేరమ్మపేట ప్రాంతంలో ఉన్న మెన్నోనైట్ బ్రదరెన్ (ఎంబీ)చర్చి మిషనరీ ఆస్తుల పరిరక్షణ కోసం న్యాయపోరాటం చేస్తామని మెన్నోనైట్ బ్రదరెన్ చర్చి ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు ప్రకటించారు.సుమారు రూ.500కోట్ల విలువైన 57ఎకరాల క్రైస్తవ మిషనరీ ఆస్తులను కాపాడుకునేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా,రాజ్యాంగ పరిధిలో న్యాయపరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు.ఈ మేరకు శనివారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం సమీపంలో బహిరంగ లేఖను విడుదల చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ...జడ్చర్లలోని కావేరమ్మపేటలో ఉన్న మెడికల్ సెంటర్‌తో పాటు సంబంధిత ఆస్తులు క్రైస్తవ మిషనరీ సేవలు,సమాజ సంక్షేమం కోసం వినియోగించాల్సినవని తెలిపారు. విదేశీ మిషనరీలు చర్చి సేవల కోసం సమకూర్చిన ఈ ఆస్తులు వివిధ పరిణామాల నేపథ్యంలో బ్యాంకుల వేలం ద్వారా ఇతరుల ఆధీనంలోకి వెళ్లాయని పేర్కొన్నారు.గతంలో ఆస్తుల నిర్వహణకు సంబంధించిన వ్యక్తులు,బ్యాంకు ఋణాల వ్యవహారాలు,ఆస్తుల వేలం ప్రక్రియపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఆస్తులకు సంబంధించి గతంలో వివిధ ప్రభుత్వ శాఖలు,రెవెన్యూ అధికారులు,కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి లేఖలు వచ్చినప్పటికీ బ్యాంకులు ఋణాల ప్రక్రియను కొనసాగించాయని కమిటీ ఆరోపించింది. బ్యాంకుల వేలంలో ఆస్తులను కొనుగోలు చేసిన వ్యక్తులు,అక్కడ నివసిస్తున్న వారికి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా సెప్టెంబర్ 20న ఉదయం 9 గంటలకు ప్రాంగణంలోని నిర్మాణాలను కూల్చివేశారని కమిటీ ఆరోపించింది.ఈ చర్యలు చట్టబద్ధంగా ఉన్నాయా అనే అంశంపై విచారణ జరిపించాలని సంబంధిత అధికారులను కోరినట్లు వెల్లడించింది.ఈ సమస్యపై ఈనెల12,19తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సంబంధిత ప్రభుత్వ కార్యదర్శులు,జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి,తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రాలు సమర్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఆస్తుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఆస్తులను తిరిగి మిషనరీ సంస్థకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే సమయంలో, వేలం ద్వారా ఆస్తులను కొనుగోలు చేసిన వారికి తాము వ్యతిరేకం కాదని,ఆస్తుల కొనుగోలుకు వారు వెచ్చించిన మొత్తంతో పాటు కోర్టు ఫీజులు,ఇతర న్యాయపరమైన ఖర్చులను తిరిగి చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. అవసరమైతే నష్టపరిహారం చెల్లించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు.ఈ మేరకు కొనుగోలుదారులకు లిఖితపూర్వక విజ్ఞప్తి, హెచ్చరికతో కూడిన బహిరంగ లేఖను విడుదల చేశామని, లేఖ అందిన ఏడు రోజుల్లోగా తమ అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరినట్లు చెప్పారు.స్పందన రాకపోతే సివిల్, క్రిమినల్ కేసులతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.ఇదే విషయాన్ని రిజిస్టర్డ్ పోస్టు ద్వారా న్యాయ నోటీసుల రూపంలో కూడా తెలియజేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మెన్నోనైట్ బ్రదరెన్ చర్చిప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు హోషయ్య,డేవిడ్,ఎం.భాస్కర్,శ్యాంసన్,దేవరాజ్,మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు అందజేత..



**బెల్లంపల్లి,అక్టోబర్24(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్‌కు ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును మంత్రి చేతుల మీదుగా అందజేసి అభినందించారు.కరోనా సమయంలో అశోక్ యాదవ్ చేసిన సామాజిక సేవలు ప్రశంసనీయమని, అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం గర్వకారణమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని,ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సందేనవేణి మహేంద్ర,తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం వ్యవస్థాపకుడు సౌధాని భూమన్నయాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదు:





**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**జీవికా పరిశ్రమ కాలుష్యంపై దుబ్బాక ఎమ్మెల్యే ఆగ్రహం..**

**పరిశ్రమను సందర్శించి,క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఎమ్మెల్యే**

**కాలుష్యాన్ని అరికట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిక**

**చేగుంట,అక్టోబర్24(సూర్యరేఖ)** చేగుంట గ్రామానికి ఆనుకుని ఉన్న 'జీవికా పరిశ్రమ' నుండి వెలువడుతున్న తీవ్ర కాలుష్యంపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం ఆయన పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో పర్యటించి,క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు.చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నల్లటి పొగ,దుమ్ము,ధూళితో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...పరిశ్రమల యాజమాన్యాలు లాభాల కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.పరిశ్రమ నుండి వస్తున్న నల్లటి పొగ కారణంగా చిన్న పిల్లలు,వృద్ధులు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని,అలాగే చుట్టుపక్కల పంటలు సైతం దెబ్బతింటున్నాయని స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు.నల్లటి పొగతో స్థానిక ప్రజలు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అవుతుంటే..ప్రభుత్వం,కాలుష్య నియంత్రణ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.జిల్లా కలెక్టర్,కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)అధికారులు వెంటనే స్పందించి,జీవికా పరిశ్రమ కాలుష్యాన్ని అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా పరిశ్రమ యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తే,బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేగుంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి,చేగుంట మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి మోదాం శ్రీనివాస్,కర్నాల్ పల్లి ఉపసర్పంచ్ శివకుమార్,డిష్ రాజు,అలీ,స్థానిక ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలు చేయాలి..

**పత్తి క్వింటాకు రూ.12వేల మద్దతు ధర కల్పించాలి..**

**సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అల్వాల వీరయ్య పిలుపు**



**మరిపెడ,అక్టోబర్24(సూర్యరేఖ)** మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు,పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం తాడూరు వీరేంకులు అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మరిపెడ మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రైతులు పండించిన పత్తికి క్వింటాకు రూ.12వేల మద్దతు ధర కల్పించాలని,24గంటల నాణ్యమైన విద్యుత్తు అందించాలని డిమాండ్ చేశారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు,వితంతువులు,దివ్యాంగులు, ఒంటరి మహిళలు,గీత,నేత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయాలన్నారు.తానంచర్ల ఆయకట్టు మరమ్మతులు చేపట్టాలని,గ్రామాల్లో రహదారులు,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని,అంబేద్కర్ అభయహస్తం కింద దళిత,గిరిజన యువతకు రూ.12లక్షల ఆర్థిక సహాయం అందించాలని అన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న,జిన్న లచ్చన్న,తాడూరు వీరేంకులు,నందిపాటి వెంకన్న,ఎర్ర ఎంకన్న,షేక్ షరీఫ్,నలబోలు లక్ష్మారెడ్డి,చేనబోయిన వెంకన్న,భూక్యచంద్రునాయక్,పోలెపాక గణేష్,లాలయ్య,పటాన్ ఇమామ్ సాబ్,బాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమయ్యే నాయకుడు ఎం.డి.ఖాజా పాషా త్వరగా కోలుకోవాలి..

**అనారోగ్యంతో బాధపడుతున్న మైనార్టీ నాయకుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు**







**బెల్లంపల్లి,అక్టోబర్24(సూర్యరేఖ)** బెల్లంపల్లి,ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుపోతూ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఎస్ఐఆర్ నియోజకవర్గ ఇంచార్జి,బెల్లంపల్లి పట్టణం 8వ వార్డుకు చెందిన మైనార్టీ నాయకుడు ఎం.డి.ఖాజా పాషా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దావాస్వాతి రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ చైర్పర్సన్ సూరిబాబు తదితరులు ఖాజాపాషా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయనకు మనోధైర్యాన్ని అందించారు.ప్రజల మధ్య ఉంటూ.. సేవే లక్ష్యంగా ముందుకు ఎం.డి.ఖాజాపాషా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తన పరిధిలోని ప్రజలతో నిరంతరం మమేకమవుతూ,ప్రతి ఒక్కరినీ కలుపుకుపోవడంలో చొరవ చూపుతున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.కులమత భేదాలకు తావివ్వకుండా ప్రజల సమస్యలపై స్పందిస్తూ, తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఎమ్మెల్యే సూచనలు,పార్టీ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో సేవలందిస్తున్నారు.అలాంటి ప్రజాసేవకుడు అనారోగ్యానికి గురికావడం బాధాకరమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఖాజాపాషా త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒక నాయకుడు అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆయనను పరామర్శించేందుకు ఇంతమంది నాయకులు స్వచ్ఛందంగా తరలిరావడం ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణకు,నాయకులతో ఉన్న సత్సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రజలతో మమేకమై సేవలందించే నాయకులకు సమాజంలో లభించే గౌరవం ప్రత్యేకమైనదని ఈ పరామర్శ కార్యక్రమం చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు మునీర్ పాషా,ఓబీసీ నాయకుడు బండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా బానోత్ ప్రసాద్..

**డీఎస్ఎఫ్ఐ బలోపేతానికి కృషి చేయాలి..**

**విద్యార్థుల హక్కుల సాధనకు కృషి చేయాలి..**

**కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి కేలోత్ సాయికుమార్,రాష్ట్ర నాయకుడు గుగులోత్ సూర్యప్రకాష్**



**మరిపెడ,అక్టోబర్24(సూర్యరేఖ)** భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం(డీఎస్ఎఫ్ఐ) మరిపెడ మండల అధ్యక్షుడిగా బానోత్ ప్రసాద్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కేలోత్ సాయికుమార్,రాష్ట్ర నాయకుడు గుగులోతు సూర్యప్రకాష్ ఆయనకు కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...విద్యార్థుల హక్కుల సాధన,విద్యారంగ సమస్యల పరిష్కారం,సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తూ,మరిపెడ మండలంలో డీఎస్ఎఫ్ఐని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌ల విడుదల,పెండింగ్ బకాయిల చెల్లింపు,ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం,విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జెన్‌జీ యువత ఆలోచనలకే పరిమితం కాకుండా కార్యాచరణలోకి రావాలని, విద్యారంగంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించాలని నాయకులు పేర్కొన్నారు.గతంలో ఇతర విద్యార్థి సంఘంలో,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగంలో పనిచేసిన బానోత్ ప్రసాద్ తాజాగా డీఎస్ఎఫ్ఐలో చేరి మండల అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

## రేణుక ఎల్లమ్మ,నల్లపోచమ్మ ఆలయం వార్షికోత్సవాలు...



**శేరిలింగంపల్లి,అక్టోబర్24 (సూర్యరేఖ)** నేతాజీనగర్ కాలనీలో జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించిన రేణుక ఎల్లమ్మ,నల్లపోచమ్మ ఆలయం వార్షికోత్సవం పూజా,అన్నదాన కార్యక్రమాలలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, రాదారాణిరెడ్డి,సత్యం,అమ్మ చిట్టెమ్మ,లాల్ రెడ్డి, జయారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..నేతాజీనగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ భగవతి రేణుకఎల్లమ్మ,నల్లపోచమ్మ ప్రతిష్ట పూర్తిచేసుకొని పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా ఆలయ ధర్మకర్త వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారికి అభిషేకాలు పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని స్వయంభుగా వేలసిన అమ్మవారు శ్రీభగవతి రేణుకఎల్లమ్మ,నల్లపోచమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరి మీద ఉండాలని,అందరూ ఆరోగ్యంతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని,వర్షాలు సకాలంలో పడాలని, పాడిపంటలు బాగుండాలని,అందరూ ఆనందంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు,రాదారాణిరెడ్డి,సత్యం అమ్మచిట్టెమ్మ,లాల్ రెడ్డి,జయారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## హైతబాద్ ఎంపీటీసీ మాజీ సభ్యురాలు చక్కటి రాజ్యలక్ష్మి గుండెపోటుతో మృతి..



**శంషాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం హైతాబాద్ (పెద్దవీడు)మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చక్కటి రాజ్యలక్ష్మి శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు.హైతాబాద్ కు చెందిన చక్కటి బల్వంత్ రెడ్డి భార్య రాజ్యలక్ష్మి శంషాబాద్ పట్టణంలోని మధురానగర్ లో నివాసం ఉంటున్నారు.గుండె సంబంధిత వ్యాధితో ఇటీవల నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందారు . కోలుకుని ఆరోగ్యంగా ఉన్న ఆమెకు శనివారం తెల్లవారుజామున అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో పడుకున్న చోటే ప్రాణాలు వదిలింది . ఆమె స్వర్గస్తురాలు అయిన విషయం తెలుసుకుని మధురానగర్ కాలనీకి చెందిన ప్రజలు ఆమె ఇంటికి వచ్చి నివాళులు అర్పించారు.అనంతరం ఆమె మృతదేహాన్ని స్వగ్రామం పెద్దవీడు గ్రామానికి తీసుకెళ్లి స్థానికుల సందర్శనార్థం ఉంచారు. శనివారం సాయంత్రం బంధుమిత్రులు గ్రామస్తుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు.ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు .

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి..





రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

**మంచిర్యాల,అక్టోబర్24(సూర్యరేఖ)** గోదావరి పుష్కరాలు-2027లో భాగంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,మండల తహసిల్దార్ రఫతుల్లా,మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్,జిల్లా దేవాదాయ అధికారి రవి లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...గోదావరి పుష్కరాలలో భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం దాదాపు 2 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేసిందని,పుష్కర ఘాట్ల నిర్మాణం,ప్రధాన దేవాలయాల అభివృద్ధి,పునర్నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని తెలిపారు.బాసర ఆలయానికి354 కోట్ల రూపాయలు కేటాయించగా,అందులో 324కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులు కాగా, మిగిలిన సుమారు 30కోట్ల రూపాయలు విరాళాల రూపంలో సమకూరనున్నాయని తెలిపారు.కాళేశ్వరం ఆలయానికి 198కోట్ల రూపాయలు,దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆలయానికి 276కోట్ల రూపాయలు,ధర్మపురి ఉగ్ర నరసింహస్వామి ఆలయ నిర్మాణ, పునర్నిర్మాణ పనులకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.దేవాలయాల అభివృద్ధితో పాటు పుష్కర ఘాట్లు,ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు 1వేయి కోట్ల రూపాయలు, ప్రధాన దేవాలయాల అభివృద్ధికి సుమారు 1వేయికోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,కందకుర్తి, మంథని తదితర ప్రాంతాలలోని ఆలయాలు,ఘాట్ల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.దేవాలయాలలో ఇప్పటికే సుమారు40 శాతం పనులు పూర్తయ్యాయని,మిగిలిన పనులను పుష్కరాల నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను కాంట్రాక్టర్లు ప్రారంభించారని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్లు వారానికొకసారి సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని గూడెం గుట్ట ఆలయ అభివృద్ధికి 58కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,అక్కడి రాతి నిర్మాణ పనుల కారణంగా కొన్ని పనులకు అదనపు సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికీ,పుష్కరాల సమయంలో భక్తులకు దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.పుష్కర ఘాట్ల నిర్మాణానికి సంబంధించి తవ్వకం పనులు ప్రారంభమయ్యాయని,నీటిమట్టం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా పనులు చేపడతామని తెలిపారు.భక్తుల భద్రత,సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు.పుష్కరాల సందర్భంగా టెంట్ సిటీలు,పార్కింగ్ స్థలాలు,త్రాగునీరు,ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. పోలీసుశాఖకు అవసరమైన బడ్జెట్ కేటాయించామని,ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహాల నిర్వహణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవస్థలను వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల సందర్భంగా గోదావరి తీరంలోని ప్రధాన ఘాట్ల వద్ద గోదావరి హారతి నిర్వహించడంతో పాటు భక్తి, ఆధ్యాత్మికత ఉట్టిపడే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.గోదావరి తీరంలోని 67ఘాట్లకు కలిపి ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 5నుంచి6 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.పుష్కరాల సమయంలో తాత్కాలిక వసతి,ఇతర సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. 2027జూన్ 26నుంచి జూలై 7వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సన్నద్ధమవుతోందని తెలిపారు. పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి తీరం వద్ద పుష్కర ఘాట్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని గోదావరి తీరం వద్ద కొనసాగుతున్న పుష్కర ఘాట్ పనులను జిల్లా కలెక్టర్, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,చైర్మన్ పెద్దింటి పద్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అజ్మత్ అలీ,లతో కలిసి పరిశీలించారు.పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని చెరువు వద్ద పర్యాటక ప్రాంత అభివృద్ధి అంశంపై పరిశీలించారు. పట్టణంలోని మదన పోచమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల,దేవాదాయశాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

మెట్టుగూడలో పట్టభద్రులకు సహాయ కేంద్రం

**సికింద్రాబాద్,అక్టోబర్ 24 (సూర్యరేఖ):** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు నూతన ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మెట్టుగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం ప్రస్తుత ఎన్నికల కోసం ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

ఫారం-18,ఫారం-6 నమోదుకు సహాయం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం ఫారం-18తో పాటు నూతన ఓటరు నమోదుకు ఫారం-6 ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ హెల్ప్‌డెస్క్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఓటరు నమోదుకు అవసరమైన డిగ్రీ లేదా సమాన విద్యార్హత ధ్రువీకరణ పత్రం,మార్కుల మెమో,ఆధార్ కార్డు,సాధారణ ఓటరు గుర్తింపు కార్డు,పాస్‌పోర్ట్ సైజు ఫోటో తదితర పత్రాలను తీసుకురావాలని సూచించారు.అర్హులైన పట్టభద్రులకు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని రాజేందర్ యాదవ్ అన్నారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని





ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఓటరు నమోదు ప్రక్రియపై సందేహాలు ఉన్నవారు మెట్టుగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస, అనురిధి,టెంపుల్ శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు రూత్ క్లారి,కస్తూరి,సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్య
## ప్రైవేట్ హాస్టల్‌లో బీటెక్ విద్యార్థిని మృతి..

కారణాలపై పోలీసుల ఆరా..





**మేడ్చల్,అక్టోబర్24(సూర్యరేఖ)** గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయలోని సీఎంఆర్ ఐటీ కళాశాలలో విషాద ఘటన చోటుచేసుకుంది.బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న19ఏళ్ల విద్యార్థిని జంగిటి అక్షయ ప్రైవేట్ హాస్టల్‌లో ఉరివేసుకుని మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అక్షయ కండ్లకోయలోని సీఎంఆర్ ఐటీ కళాశాలలో ఈసీఈ విభాగంలో రెండో సంవత్సరం చదువుతోంది. కళాశాల సమీపంలోని ముకుంద ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటోంది.ఈ క్రమంలో తన గదిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నట్లు సమాచారం.విద్యార్థిని మృతిపై సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేందర్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.అయితే అక్షయ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## సందు సందున బెల్టు షాపులు
## అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

ఎక్సైజ్ అధికారుల తీరుపై ఆరోపణలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,అక్టోబర్ 24 (సూర్యరేఖ): మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో కిరాణా దుకాణాల మాటున అక్రమ బెల్టు షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాజీవ్ నగర్,తెలంగాణ నగర్,ఎన్టీఆర్ నగర్ ప్రాంతాలతో పాటు దండేపల్లి, లక్షెట్టిపేట,జన్నారం,హాజీపూర్ మండలాల్లోనూ అనధికా రికంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని చోట్ల అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని,మైనర్లకు కూడా అమ్ముతున్నారనే ఫిర్యాదులు ఉన్నాయని పేర్కొంటున్నారు.

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు?

అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం ఇచ్చినా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.కొన్ని ప్రాంతాల్లో బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి మామూళ్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.అయితే ఈ ఆరోపణలపై అధికారుల స్పందన తెలియాల్సి ఉంది.అక్రమ మద్యం విక్రయాలను అరికట్టి,నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న దుకాణాలపై తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి..

జాజారి దినేష్ కుమార్




**కామారెడ్డి,అక్టోబర్24 (సూర్యరేఖ)** రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు. .జనసేన పార్టీ కామారెడ్డి నియోజకవర్గ నాయకుడు జాజారి దినేష్ కుమార్ ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ కామారెడ్డి నియోజకవర్గ నాయకుడు జాజారి దినేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.అప్పులు తెచ్చి,పెట్టుబడులు పెట్టి,కష్టపడి విత్తనాలు నాటి,పంట చేతికొచ్చే టైంకి"విద్యుత్ సమస్యతో పంటలు ఎండిపోయి.రైతులు బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందస్తు చర్యగా రైతులకు అవగాహన కల్పిస్తే ఈ సమస్య వచ్చేది కాదని దినేష్ కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతన్నలను ఆదుకోవాలని దినేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు జనసేన పార్టీ రైతులకు అండగా ఉంటుందని అన్నారు.

# అసంపూర్తిగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు..

రెండు నెలలైనా పూర్తికాని సీసీ రోడ్డు పనులు..

రూ.18లక్షలు మంజూరైనా రోడ్డు కోసం ఎదురుచూపులు

**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)** హైదర్‌గూడ డివిజన్ పరిధిలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు రెండు నెలలుగా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి నెలలు గడిచినా నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఆ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించాలంటే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు.సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.రోడ్డు నిర్మాణానికి అధికారులు రూ.18లక్షలు మంజూరు చేయగా,టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది.అయితే,కాంట్రాక్టర్ రెండు నెలల క్రితం రోడ్డును చదును చేసి వదిలేయడంతో పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంజూరైన రోడ్డును నిర్మించకుండా పక్క గల్లీలో సీసీ రోడ్డు వేశారని,ఉన్న రోడ్డును అలాగే వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ కొత్త రోడ్డు వేస్తామని చెప్పి పనులు అసంపూర్తిగా వదిలేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.ఈ విషయమై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ అత్తాపూర్ సర్కిల్ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి ఉప్పర్‌పల్లి గ్రామాన్ని సందర్శించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం రోడ్డు నిర్మాణంపై అధికారులతో మాట్లాడారు.రెండు వారాల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు ధర్మారెడ్డి తెలిపారు.ఇప్పటికైనా ఇంజినీరింగ్ అధికారులు స్పందించి నిలిచిపోయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి తమ ఇబ్బందులు తొలగించాలని



ఉప్పర్‌పల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు

# తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం..







పార్టీ కార్యకర్తలే బీజేపీకి బలం..

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలి..

తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,అక్టోబర్ 24(సూర్యరేఖ)** తెలంగాణలో భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు,ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలకు చెందిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ సంస్థాగత బలోపేతం,రానున్న రాజకీయ కార్యక్రమాలు,కార్యకర్తల సమన్వయం,ప్రజల్లో పార్టీకి మరింత ఆదరణ పెంచే అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి..

బీజేపీ బలోపేతం అనేది కేవలం నాయకుల బాధ్యత మాత్రమే కాదని,ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని ఆయన ప్రసంగంలో పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలపై స్పందించినప్పుడే పార్టీపై విశ్వాసం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడినట్లు వెల్లడించారు.

రానున్న రాజకీయ కార్యక్రమాలకు సిద్ధం కావాలి..

రానున్న రోజుల్లో పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చినట్లు ప్రసంగ రూపంలో వివరించవచ్చు. ప్రతి ప్రాంతంలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం,యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం,ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడం,బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు సూచించినట్లు పేర్కొన్నారు.

నాయకుల మధ్య సమన్వయమే కీలకం..

హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల్లో పార్టీని మరింత విస్తరించేందుకు నాయకుల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నట్లు కథనాన్ని రూపొందించవచ్చు.ప్రతి నియోజకవర్గంలో స్థానిక పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలకు సంబంధించిన అంశాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగాలని సూచించినట్లు తెలిపారు. సీనియర్ నాయకుల అనుభవాన్ని,యువ నాయకుల ఉత్సాహాన్ని కలిపి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,అందరూ ఒకే లక్ష్యంతో పనిచేసినప్పుడే సంస్థాగతంగా బలమైన ఫలితాలు సాధించగలమని వెల్లడించారు.

తెలంగాణలో బీజేపీకి మరింత ప్రజాదరణ తీసుకురావాలి..

తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజాక్షేత్రంలో చురుకుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజల ఆకాంక్షలను తెలుసుకోవడం,స్థానిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం,పార్టీ విధానాలను ప్రజలకు వివరించడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని వివరించారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగడం ద్వారా సంస్థాగత బలోపేతం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు జనసేన పార్టీ మద్దతు. జనసేన నాయకుడు ఎల్లమ్మల భాస్కర్.



**ఎల్లారెడ్డి,అక్టోబర్24(సూర్యరేఖ)** ఎన్ హెచ్ఎం ఉద్యోగులు చేపట్టిన నిరావధిక సమ్మె శనివారం12వ రోజుకు చేరింది.ఉద్యోగులకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆపార్టీ లింగంపేట మండలం నాయకులు ఎల్లమ్మల భాస్కర్ తెలిపారు ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఆయన అన్నారు.రాబోయే రోజుల్లో నిరంతరం ప్రజా సమస్యలే ప్రధాన సమస్యగా తీసుకొని ప్రజల్లోకి వెళ్తామని ఆయన అన్నారు. నిజామాబాద్ పార్లమెంటరీ ఇంచార్జ్ మీసాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎన్హెచ్ఎం ఉద్యోగులకు సంఘీభావం తెలిపినట్లు భాస్కర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా ఆవిర్భావ సదస్సుకు ఆహ్వానం

రేపు నారాయణపేటలో సదస్సు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఈశ్వర్ పిలుపు




**నారాయణపేట,అక్టోబర్24 (సూర్యరేఖ):** బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక హక్కులు,రాజ్యాంగ హక్కులు,జనాభా నిష్పత్తి ప్రకారం వాటాల సాధనపై చర్చించేందుకు బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ నారాయణపేట జిల్లా ఆవిర్భావ సదస్సును ఆదివారం నిర్వహించను న్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఈశ్వర్ తెలిపారు. ఈ సదస్సుకు బీసీ,ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ,ప్రజాస్వామ్య వాదులు,వివిధ కుల సంఘాల నాయకులు,విద్యా సంఘాల ప్రతినిధులు,విద్యావంతులు,మేధావులు,వివిధ రాజకీయ పార్టీల్లోని బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులు,కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణలో అన్ని కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి,ఎవరి జనాభాకు తగిన వాటా వారికి దక్కేలా హక్కుల సాధన కోసం చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సదస్సుకు బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా,మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య విశిష్ట అతిథిగా హాజరుకానున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రామయ్య యాదవ్,పాలమూరు విశ్వవిద్యాలయ సామాజిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ కుమారస్వామి ముఖ్య వక్తలుగా ప్రసంగించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు నారాయణపేట--హైదరాబాద్ రోడ్డులోని శ్రీ గాయత్రి ఏసీ ఫంక్షన్ హాల్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు ఈశ్వర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ఆహ్వానాన్ని స్వీకరించి సభకు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ టీవీ ప్రారంభం..

విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధనకు అవకాశం..

స్మార్ట్ టీవీని విరాళంగా అందించిన జార్ఖండ్‌కు చెందిన రాహుల్ అగర్వాల్




**రాజేంద్రనగర్, అక్టోబర్24(సూర్యరేఖ)** విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో రాజేంద్రనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్మార్ట్ టీవీని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుధాకర్ హాజరుకాగా,మండల విద్యాశాఖాధికారి శంకర్ రాథోడ్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.జార్ఖండ్‌కు చెందిన రాహుల్ అగర్వాల్ విద్యార్థులకు ఆన్‌లైన్ విద్య,సమాచార సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మెరుగైన బోధన అందించాలనే ఉద్దేశంతో పాఠశాలకు స్మార్ట్ టీవీని విరాళంగా అందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...స్మార్ట్ టీవీ ద్వారా పాఠ్యాంశాలను దృశ్యరూపంలో వివరించే అవకాశం ఉంటుందని,దీంతో విద్యార్థుల్లో ఆసక్తి పెరిగి పాఠాలను సులభంగా అర్థం చేసుకునేందుకు దోహదపడుతుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో వినియోగించడం వల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు దాతలు ముందుకొచ్చి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు.పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించిన రాహుల్ అగర్వాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి స్మార్ట్ టీవీ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713